నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మహబూబ్‌నగర్
ఆదివారం | ఆగస్టు 18. 2024 | www.navatelangana.com

ఫోటో 8

వృద్ధుల కోసమే వైద్య శిబిరం



నవతెలంగాణ- రాజాపూర్

మండల కేంద్రంలో ఆయూష్ శాఖ.. ప్రభుత్వ అయుర్వేద వైద్యశాల రాజాపూర్ ఆద్వర్యంలో గ్రామ పంచాయతి ఆవరణలో వయోవృద్దులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించి న్నట్లు ఆయుర్వేద డా.హరికుమార్ తెలిపారు.ఈ శిబిరంలో 84 మందికి బీపీ షుగర్ చర్మరోగాలు మోకాళ్ల నొప్పులు, నడుము నొప్పులు మొదలగు రోగాలకు ఉచితంగా మందులు పంపిణీ చేశా మన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో మచ్చేందర్,ఎంపీవో వెంకట్రాములు, పంచాయతి సెక్రెటరి జ్ఞానేశ్వర్, జిల్లా ప్రోగ్రాం మేనేజర్ సురేష్ నాయక్, డాక్టర్లు రాజేందర్, స్వరూప, ఫార్మాసిస్టులు ఉత్తరయ్య, దశరథం, కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

మహాత్మా గాంధీ రాజీవ్ గాంధీ విగ్రహాల పరిశీలన



నవ తెలంగాణ -మహబూబ్ నగర్

మహబూబ్‌నగర్ జిల్లాకేంద్రంలోని అశోక్ టాకీస్ చౌరస్తాలో దేశానికి స్వాతంత్రం సాధించడంలో క్రియాశీలకంగా పని చేసిన మహాత్మా గాంధీ, దేశ అభివృద్ధిలో ప్రముఖ భూమిక పోషించిన రాజీవ్ గాంధీ విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నట్లుగా పార్టీ జిల్లా అధ్యక్షులు దేవరకద్ర ఎమ్మెల్యే జై మధుసూదన్ రెడ్డి తెలిపారు. శనివారం విగ్రహాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర్యం సాధించడంలో తనవంతు శైలితో అందిస్తే అహర్నిశలు పనిచేస్తూ ప్రాణాలను సైతం దేశం కోసం తృణప్రాయంగా ఒదిలిన మహనీయుల విగ్రహాలను పెట్టడం సంతోషంగా ఉందన్నారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్, లక్ష్మణ్ యాదవ్, నటరాజ్ ఖాద్రి,, వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్ కౌన్సిలర్ ప్రశాంత్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వీడని సాగునీటి చిక్కులు

- కృష్ణానది నీటిని నోచుకోని గ్రామాలు
- ప్రతి రోజు ఆరులక్షల క్యూసెక్కులున్నా..నీటి కొరత శూన్య
- దిక్కుతోచని స్థితిలో కృష్ణ మండల ప్రజలు
- సాగునీరు అందించి పంటలు కాపాడాలి : రైతులు

తెలంగాణలో కృష్ణానది తొలిఅడుగు పెట్టేది పాలమూరు జిల్లా కృష్ణ మండల పరిధిలోని తంగెడి గ్రామం.ఏవిధంగా చూసినా...ఈ ప్రాంతానికి సాగునీరు అందిన తర్వాతనే మిగితా ప్రాంతాలను సస్యశ్యామలం చేయాలి. ఉమ్మడి జిల్లాతో పాటు రంగారెడ్డి, వికారాబాద్,నల్లగొండ వంటి జిల్లాలకు సాగునీరు హైదరాబాద్ నగరానికి తాగునీరు అందిస్తున్న కృష్ణ మండల పరిధిలోని గ్రామాలకు సాగునీరు అందడం లేదు. సారవంతమైన భూములున్నా..నీరులేక సాగుకు నోచుకోవడంలేదు. నూటికి 90 శాతం మంది సాగు మీద ఆధార పడి జీవిస్తున్న ఈ ప్రాంత ప్రజల జీవనాధారమైన వ్యవసాయదారులకు సాగునీరు అందించి జీవనో పాధి కల్పించాలని రైతు సంఘాల నాయకులు కోరుతున్నారు.



నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

కర్నాటక తర్వాత నారాయణపేట జిల్లా తంగెడి గ్రామంలో కృష్ణానది తొలి అడుగు పెడుతున్నది. ప్రతి యేటా ఆరు నెలల పాటు ఇక్కడ సాగు నీరు పుష్కలంగా లభిస్తోంది.అయినా నది సమీప గ్రామాలకు సాగు, తాగునీరు కొరత ఏర్పడుతోంది. కృష్ణానది నుంచి సాగునీరు అందించడానికి గత ప్రభుత్వాలు ఏడు లిఫ్టులు ఏర్పాటు చేశారు. తంగెడి, క్షీరలింగేశ్వర, ముడుమాల్ ఒకటి, రెండో లిఫ్టు, స్వయంభూ, లక్ష్మి వెంకటేశ్వర, గూడబల్లూరు లిఫ్టులను ఏర్పాటు చేశారు. ఈలిఫ్టుల ద్వారా ఇందూపూర్, తంగెడి, ముడుమాల్, మురహూరదొడ్డి, గుడబల్లూరు, గురిజాల,అయినాపూర్, చేగుంట గ్రామాలకు నీరు అందించాల్సింది. గురిజాల , అయినా పూర్, చేగుంట గ్రామాలకు సాగు నీరు రావడం లేదు. ఇక మిగితా గ్రామాలలో సగం పంటలకు మాత్రమే నీరు అందుతోంది. కృష్ణ మండలంలో 36 వేల ఎకరాల రెవెన్యూ భూమి ఉండగా 33 వేల ఎకరాలలో వివిధ రకాల పంటలు సాగవుతాయి. 20 వేల ఎకరాల స్థిరీకరించిన ఆయకట్టు ఉండగా అందులో కేవలం 10 వేల ఎకరాలకు సాగు నీరు అందిస్తున్నారు. మిగితా తరికి సాగు నీరు అందడం లేదు.



ముఖ్యంగా కాల్వలు పూడిక వల్ల చివరి ఆయకట్టుకు నీరు అందడం లేదు. లిఫ్టులకు అమర్చిన మోటార్లు సైతం ఆధునికమైనవి కావు. పురాతనమైన మోటార్ల వల్ల ఆశించిన స్థాయిలో నీరు రావడం లేదు. ఏ కారణం చేతనైనా మోటార్లు చెడిపోతే రైతులే బాగు చేయించుకోవాల్సి వస్తోంది. నీటి నిర్వహణ కమిటీలకు గాకుండా ప్రభుత్వమే నిర్వహించాలని కొత్తమోటార్లు ఏర్పాటు చేయాలని రైతు సంఘం నాయకులు కోరుతున్నారు. ఉమ్మడి జిల్లాలో సాగునీటి నిర్వహణ లోపబూయిష్టంగా ఉంది. కెఎల్ఐలో భూములు కోల్పోయిన వారికి 15 ఏళ్లు దాటినా ఇంకా పరిహారం ఇవ్వడం లేదు. వనపర్తిజిల్లా వీపనగండ్ల, బొల్లారం, కొర్లకుంట ఓల్వాపూర్, సంగినేనిపల్లి, గ్రామాల రైతులు పరిహారం కోసం ఎదురు చూస్తున్నారు. గోపాల్‌దిన్నె రిజర్వాయరు పరిధిలో 100 మంది బాదితులకు పరిహారం అందాల్సింది. చిన్నోనిబాయి పరిధిలో గత ఏడాది 30 వేల ఎకరాలు ఎండిపోయింది. ఈసారి అటువంటి పరిస్థితులు రాకుండా చివరి ఆయకట్టుకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాల్సి ఉంది. పాన్‌గల్, గోపాల్‌పేట పరిధిలోని సాగు భూములకు నీరు అందించే డి- 8 నిర్మాణం చేయాల్సింది. కెఎల్ఐ పరిధిలో ఇంకా 250 స్ట్రక్చర్‌లు నిర్మాణం చేయాల్సి ఉంది. కాల్వల మరమ్మతులు చేయాల్సి ఉంది. ఇప్పటికైనా తెలంగాణలో నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం రైతుల సాగు నీటి లమస్యలు పరిష్కారం కోసం కృషి చేయాలని రైతు సంఘం నాయకలు కోరుతున్నారు.

పిల్లకాల్వల నిర్మాణంతో ,లిఫ్టులను మరమ్మతు చేయాలి

కృష్ణ నారాయణపేట జిల్లాలోనే అడుగు పెడుతున్నా... ఇక్కడ మాత్రం సాగు నీటికష్టాలు తప్పడం లేదు. ఏడు లిఫ్టులు ఉన్నా రైతులకు సాగు నీరు రావడం లేదు. లిఫ్టుల నిర్వహణను ప్రభుత్వమే చేపట్టాలి.

జీ. వెంకట్‌రాంరెడ్డి, సీపీఐ(ఎం)నారాయణపేట జిల్లా

ఓటర్ జాబితా పై ఇంటింటి పరిశీలన చేయాలి

- రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి

నవ తెలంగాణ -మహబూబ్ నగర్



ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం పై ముందస్తు ఏర్పాట్లలో భాగంగా బిఎల్ఓ శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని, ఇంటింటి పరిశీ లన చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లతో కోరారు. శనివారం ఆయన హైద్రాబాద్ నుండి ఓటరు జాబితా సవరణ సందర్భంగా చేయాల్సిన ముందస్తు ఏర్పాట్ల పై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.బిఎల్వోల ఖాళీలు ఉన్నచోట తక్షణమే నియామకం చేపట్టాలన్నారు. ఓటరు జాబితా ఇంటింటి పరిశీలన సందర్భంగా చేసే విధుల పై శిక్షణ కార్యక్రమంలో వివరించాలన్నారు.ప్రతి బిఎల్ఓ కు ఓటరు జాబితాను అందజేసి ప్రతి గ్రామం వారిగా వారి పోలింగ్ కేంద్రం పరిధిలోకి వచ్చే మ్యాప్ ను సైతం ఇవ్వాలన్నారు. ఇంటి నెంబర్లు,వారి పోలింగ్ కేంద్రం పరిధిలో ఎంతమంది ఓటర్లు ఉన్నారు. ఆ పరిధిలో ఎంతమంది ప్రముఖ ఓటర్లు ఉన్నారనే వివరాలను సైతం బిఎల్ఓ లకు అప్పగించాలని తెలిపారుల్ల.వీలైనంత త్వరగా ఓటరు జాబితా ఇంటింటి పరిశీలనను ప్రారంభించాలని అన్నారు. అలాగే ఓటరు జాబితా పై వచ్చిన అభ్యంతరాలను పరిష్కరించాలని, వీటన్నిటిని బీఎల్ఓ యాప్ ద్వారా నిర్వహించాలని అన్నారు..ఈ వీడియో కాన్ఫెరెన్స్ కు రాష్ట్ర స్థాయి నుండి అదనపు సీఈఓ లోకేష్ కుమార్ పాల్గొనగా,జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి,రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావ్,స్పెషల్ కలెక్టర్ మధుకర్ రెడ్డి ,ఆర్‌డిఓ.ఈ.నవీన్, ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

సైబర్ నేరగాళ్లతో అప్రమత్తం : ఎస్సై

నవతెలంగాణ- బాలానగర్



సైబర్ నేరగాళ్లతో అప్రమత్తంగా ఉండా లని బాలానగర్ ఎస్ఐ తిరుపాల్ జి శని వారం బాలానగర్ మండల కేంద్రంలో జాతీ య రహదారిపై ప్రజలకు అవగాహన కల్పించారు. మోసం చేయ డానికి పలు రకాల వస్తుంటారు. వారిని ఎవరు నమ్మరాదని అను మానం వచ్చినచో 100 డయల్ చేయాలన్నారు. ఆయన ప్రజలను కోరారు. గ్రామాలల్లో కొత్త వారు ఎవరైనా కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్సై తిరుపాలజీ ప్రజలను కోరారు. అక్కడక్కడ సీసీ కెమెరాలు ఉన్నప్పటికీ గుర్తు తెలియని దొంగలు సీసీ కెమెరాలు పగలగొట్టి దొంగతనాలకు పాల్పడు తున్నారని అవగాహన సదస్సు కల్పించారు.

19న జామీయ మజీద్ లో ధార్మిక సభ



నవతెలంగాణ- మహబూబ్ నగర్

జిల్లా కేంద్రంలోని జామీయ మజీద్ లో ఈనెల 19వ తేదీన జొహర్ నమాజ్ అనంతరం మధ్యాహ్నం 2 గంటలకు జల్సాయే రహెమతులిల్ ఆలేమిన్ ధార్మిక సభ నిర్వహిస్తున్నట్లు ఆలిండియా సున్నీ ఉల్మా మషాయఖ్ బోర్డు ప్రధాన కార్యదర్శి మౌలానా మొహసిన్ పాషా ఖాద్రీ, మజీద్ మేనేజింగ్ కమిటీ కార్యదర్శి అబ్దుల్ జకీ తెలిపారు. శనివారం జామీయ మజీద్ ఆవరణలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు.ఈ ధార్మిక సభలో మొట్టమొదటిసారిగా మహారాష్ట్ర మాలేగావ్ కు చెందిన ప్రముఖ అంతర్జాతీయ ప్రసంగీకులు సయ్యద్ అమీనుల్ ఖాద్రీ హాజరై సందేశం ఇస్తారని తెలిపారు. అదే విధంగా ప్రముఖ ధార్మికవేత్త సయ్యద్ కలీముల్లా హుస్సేని కాషిఫ్ పాషా పాల్గొంటారని తెలిపారు. ఈ సభలో ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు కోరారు. అనంతరం సభ ఏర్పాట్లను పరిశీలించారు. సమావేశంలో మతపెద్దలు సయ్యద్ అమీనుద్దీన్ ఖాద్రీ, గౌస్ మొహియొద్దీన్, జామీయ మజీద్ మేనేజింగ్ కమిటీ అధ్యక్షులు అహ్మద్ సనా, మహ్మద్ కలీమోద్దీన్, తఖీ హుస్సేన్, అబ్దుల్ అజీజ్ మాదుమ్ అబ్దుల్లా సున్నీ, మతీన్ ఉర్ రహ్మాన్, మకీన్ అన్సారీ తదితరులు పాల్గొన్నారు.

మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పదవులకు రాజీనామా చేస్తున్నాం

నవతెలంగాణ- మహమ్మదాబాద్/ గండీడ్



మహమ్మదాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం రాఘవేందర్ రెడ్డి,గండీడ్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్ శ్రీనివాస్ రెడ్డిలు తమ పదవులకు రాజీనామా చేస్తున్నట్లు శనివారం ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. పార్టీలో రెండు సంవత్సరాల నుండి పార్టీకి సేవ చేస్తున్న మాకు సరైన గుర్తింపు లేకపోవడంతో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పదవులకు రాజీనామా చేస్తున్నట్లు వారు తెలిపారు.

పంట రుణాలు మాఫీ చరిత్రాత్మకం

నవతెలంగాణ-మహమ్మదాబాద్/గండీడ్



రైతులకు రెండు లక్షల పంట రుణాలు మాఫీ చారిత్రాత్మకమని పరిగి ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి అన్నారు.శనివారం మండల పరిధిలోని నంచర్ల గేట్ పల్లవి ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన, రుణమాఫీ అమలులో భాగంగా విడతలవారీగా మాఫీ అయిన లబ్ధిదారులకు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ. దేశ చరిత్రలో రాష్ట్రంలో కాంగ్రెస్ అగ్ర నేతలు వరంగల్ డిక్లరేషన్ లో ఇచ్చిన హామీని సీఎం రేవంత్ రెడ్డి అమలు చేశారు. మూడో విడత రెండు లక్షల వరకు ఉన్న అప్పులు ఉన్న రైతులు ఖాతాల్లో డబ్బులు జమైందని తెలిపారు. రుణమాఫీ కానీ రైతులు ఎవరు అధైర్య పడొద్దు,వాళ్లకూడా రుణమాఫీ అయ్యేవిధంగా ప్రభుత్వం కృషి చేయడం జరుగుతుందని అన్నారు.రాఘవపూర్ నుండి నంచర్ల గేట్,రోడ్డు ఫోర్‌వే చేయడానికి ప్రణాళిక సిద్ధం చేశాం తెలిపారు.అనంతరం ఉమ్మడి గండీడ్ మండలానికి చెందిన 55 లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మిషాది ముబారక్ చెక్కులను అందజేశారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్లు తిరుపతయ్య,నాగలక్ష్మి,ఎంపీడీవో దేవన్న, ఎంపీఓ నరేందర్ రెడ్డి,పీఏసీఎస్ చైర్మన్ లక్ష్మీనారాయణ,సహకార సంఘం పాలకవర్గ సభ్యులు,టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఈ. రాములు, మహమ్మదాబాద్ మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేఎం నారాయణ,గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జితేందర్ రెడ్డి,మాజీ ఎంపీపీ శాంతి రంగ్యామాజీ వైస్ ఎంపీపీ రాధారెడ్డి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాఘవేందర్ రెడ్డి,నాయకులు కమతం రాజేందర్ రెడ్డి,నరసింహారావు,సుంకి రెడ్డి సతీష్ రెడ్డి,రామ్‌లాల్,ముకుందం,దామరగిద్దవిష్ణువర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.



బ్యాంకర్ల తప్పుల వల్ల ఒక్కరైతు కూడా నష్టపోవద్దు

రాష్ట్ర ఎక్సైజ్ టూరిజం పర్యాటక శాఖ మంత్రి జూపల్లి



నవ తెలంగాణ మహబూబ్ నగర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతులను అప్పుల నుండి బయటికి తీసుకొచ్చేందుకు చేపట్టిన రైతు రుణమాఫీ బ్యాంకర్లు చేసిన తప్పుల వల్ల ఒక్క రైతు కూడా నష్టపోవద్దని రాష్ట్ర ఎక్సైజ్ టూరిజం పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శనివారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని డీసీసీబీ కార్యాలయం లో డీసీసీబీ బ్యాంకు అధికారులతో జరిపిన సమీక్షా సమావేశం లో మంత్రి మాట్లాడుతూ బ్యాంకర్లు రైతుల పూర్తి స్థాయి వివరాలు సరిగ్గా లేవని రికార్డులు సరైన మార్గంలో పెట్టుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సమయం మించి పోలేదని మీ తప్పుల వల్ల నష్టపోయిన రైతుల పూర్తిస్థాయి వివరాలను సమీక్షించి అందరికీ న్యాయం జరిగే విధంగా కృషి చేయాలని తెలిపారు. మూడు దప్పలలో ఆగస్టు 15 తేదీ లోపే కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రెండు లక్షల రుణమాఫీ ప్రక్రియ పూర్తి చేశారని తెలిపారు. ఎందుకు రాష్ట్ర ప్రభుత్వం 31 లక్షల కోట్ల రూపాయలు కేటాయించిందని వారు అన్నారు. వివిధ తప్పుల కారణ చేత రుణం పొందటంలో ఇబ్బంది పడుతున్న రైతుల వివరాలను సరిచేసి వెంటనే వారి ఖాతరలో ఈ డబ్బును జమ చేయాలని బ్యాంకర్లకు సూచన చేశారు. ఈ సమీక్ష సమావేశంలో మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూధన్ రెడ్డి మాట్లాడుతూ బ్యాంకర్ల పనితీరు బాగాలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, డీసీసీబీ చైర్మన్ కోరమోని వెంకటయ్య డైరెక్టర్లు పాల్గొన్నారు.

ముున్సిపల్ కమిషనరును సస్పెండ్ చేయాలి : సీఐటీయూ

నవతెలంగాణ- జడ్చర్ల



మున్సిపల్ కమిషనరును సస్పెండ్ చేయాలని సీఐటీయూ డిమాండ్ సీఐటీ యూ రాష్ట్ర నాయకులు కిల్లె గోపాల్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి అన్నారు. శనివారం తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లా యిస్ యూనియన్ సీఐటీయూ జడ్చర్ల మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముందు జనరల్ బాడీ నిర్వహించి ,నిరసన చేశారు. సందర్భ ంగా వారు మాట్లాడుతూ కార్మికుల సమస్యలను తప్పుదోవ పట్టిస్తూ, కార్మికు లను మోసం చేస్తున్న మున్సిపల్ కమిషనర్ రాజయ్యను సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిచో ఆందోళనను ఉధృతం చేస్తా మని ఆయన హెచ్చరించారు.

కార్మికుల సమ స్యలు పరిష్కరించకుండా కార్మికులే చర్చలు చేయాలి తప్ప ఇతరులు ఎవరూ తనకు దగ్గరకు చర్చలకు రావద్దని అల్టిమేట్ ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండిం చారు. ట్రేడ్ యూనియన్ లు ఉన్నదే కార్మిక సమస్యల పరిష్కారం కోసమని ట్రేడ్ యూనియన్ల నాయ కులు ఎవరు చర్చలకు రాకూడదని, కార్మికులే తనతో మాట్లాడాలని చెప్పడం అంటే కార్మికులను బెదిరి ంచడం సమస్యల పరిష్కారానికి ముందుకు రాకు ండా, కౌన్సిలర్లను అధికారులను తప్పుదోవ పట్టిం చడం ఆయనకు తగదని, ఆయనపై చర్యలు తీసు కొని సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి తెలుగు సత్తయ్య ,సంఘం జిల్లా అధ్యక్షులు ఆకుల వెంకటేష్,సంఘంఅధ్యక్షకార్యదర్శులు మహేష్ ,కృష్ణ ,సాగర్ కేశవులు, బండి నరసింహ ,ఎస్ యాదమ్మ భారతి దేవమ్మ, అంజమ్మ, శ్యామల, అరుణ అనూష , తదితరులు పాల్గొన్నారు.

వైద్యులకు రక్షణ కల్పించాలి

- కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి దోషులను కఠినంగా శిక్షించాలి
- ఐఎంఏ జిల్లా అధ్యక్షులు డాక్టర్ రామ్మోహన్



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

కలకత్తా రాష్ట్రంలో శిక్షణ పొందుతున్న జూనియర్ డాక్టర్ పై జరిగిన అత్యాచారం హత్య చేసిన దోషులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి కఠినంగా శిక్షించాలని, వైద్యులకు రక్షణ కల్పించాలని జిల్లా అధ్యక్షులు డాక్టర్ రామ్మోహన్ డిమాండ్ చేశారు. శనివారం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పిలుపు మేరకు జిల్లా కేంద్రంలో ప్రభుత్వ ప్రైవేటు డాక్టర్లు భారీర్యాలీ నిర్వహించారు.అంబేద్కర్ చౌరస్తాలో రాస్తారోకో చేశారు.తెలంగాణ చౌరస్తాలో జరిగిన నిరసన ఉద్దేశించి ఐఎంఏ జిల్లా అధ్యక్షులు డాక్టర్ రామ్మోహన్ మాట్లా డుతూ కలకత్తా ప్రభుత్వ మెడికల్ కళాశాలలో శిక్షణ పొందు తున్న జూనియర్ డాక్టర్ పై జరిగిన పైశాచిక దాడి యావత్ భారతదేశాన్ని కదిలించిందన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ కలిసి వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో డాక్టర్ సామిల్ డాక్టర్లు పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి : కోల్‌కత్తాలో రాత్రి విధి నిర్వహణలో ఉన్న మహిళా వైద్యురాలిపై అదే ఆసుపత్రిలో ఉన్న వ్యక్తి పోర్న్ వీడియోలు చూస్తూ బాగా తప్ప తాగి డాక్టర్ పై అత్యాచారం చేసి అతి క్రూరంగా హత్య చేసిన నిందితుడిని పోలీసులు నేటి వరకు కూడా అరెస్టు చేయకపోవడం భారత సమాజం సిగ్గుపడవలసిన విషయమని ఐఎంఏ జిల్లా అధ్యక్షులు డాక్టర్ మాణిక్యాల చెన్నయ్య అన్నారు. ప్రభుత్వ డాక్టర్స్ అసోసియేషన్, జూనియర్ డాక్టర్ల అసోసియేషన్, స్టాఫ్ నర్స్ అసోసియేషన్, ల్యాబ్ టెక్నీషియన్స్ అసోసియేషన్, మెడికల్ షాప్స్ అసోసియేషన్, ఎస్ ఆర్ (సీనియర్ డాక్టర్స్)లి అసోసియేషన్, ట్రైనీ డాక్టర్స్ అసోసియేషన్, మెడికల్ విద్యార్థుల అసోసియేషన్, ఆధ్వర్యంలో పట్టణంలోని భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ మాణిక్యాల చెన్నయ్య రాజేష్ రెడ్డి, ప్రభుత్వ డాక్టర్స్ అసోసియేషన్ నాయకులు డాక్టర్ నరహరి, డాక్టర్ రమేష్ చంద్ర, డాక్టర్ రాజేష్‌గౌడ్,ప్రొఫసర్ డాక్టర్ సుప్రియ శ్రీవిద్య, జూడా నాయకురాలు డాక్టర్ శివాని,పాటు వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

కొవ్వొత్తులతో ఎస్ఎఫ్ఐ నిరసన



మహబూబ్‌నగర్ : కలకత్తా రాష్ట్రంలో శిక్షణ పొందుతున్న జూనియర్ డాక్టర్ పై జరిగిన అత్యాచారం, హత్య చేసిన దోషులను కేంద్ర,రాష్ట్ర ప్రభు త్వాలు కలిసి కఠినంగా శిక్షించాలని ఎస్ఎఫ్ఐ నాయకులు అన్నారు. జిల్లా కేంద్రంలోని న్యూ టౌన్ నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ చౌరస్తాలో లో కొవ్వొత్తులతో ఎస్ఎఫ్ఐ నాయకులు. నిరసన చేశారు.ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్, జిల్లా అధ్యక్షుడు భరత్ మాట్లాడుతూ కలకత్తా నగరంలో ఆర్జీగర్ ప్రభుత్వాత్రి, మెడికల్ కాలేజ్‌లో జూనియర్ డాక్టర్‌గా పనిచేస్తున్న మహిళ డాక్టర్‌ను అమానుషంగా అత్యాచారం చేసి చంపేసిన దుండగులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు నందు, ఈశ్వర్,తదితరులు పాల్గొన్నారు.

మహిళా సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం: ఎమ్మెల్యే



నవతెలంగాణ-మహబూబ్ నగర్

మహిళల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహబూబ్ నగర్ అర్బన్ మండలానికి చెందిన 160 మంది లబ్ధిదారులకు ఆయన కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను అందించారు. అంతకు ముందు ఆయన లబ్దిదారులను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా మహిళా సంక్షేమానికి గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని,కాంగ్రెస్ పార్టీ ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ రైతు రుణమాఫీ పూర్తి చేసిందన్నారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500/- రూపాయల కే సిలిండర్, ఇంటి అవసరాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, పాఠశాలల నిర్వహణ కోసం మహిళా సంఘాలకు బాధ్యత అప్పగించడం లాంటి ఎన్నో చారిత్రక నిర్ణయాలు ప్రభుత్వం తీసుకుందన్నారు.ఇన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తూ మహిళలకు అభయం ఇచ్చే కాంగ్రెస్ పార్టీ కి మీరు కూడా అండ గా నిలవాలని ఆయన లబ్దిదారులకు కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, కౌన్సిలర్లు జలీల్, పాషా, జాజి మొగ్గు నర్సింహులు, మోతిలాల్, మునీర్, ముస్తాక్, నాయకులు సిజె బెనహర్, లీడర్ రఘు, అబ్దుల్లా,రెవెన్యూ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

హరీష్ రావు నిలబెట్టుకో

- కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్



నవ తెలంగాణ -మహబూబ్ నగర్

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన రెండు లక్షల రుణమాఫీ ఆగస్టు 15 లోపు చేసి మాట నిలబెట్టుకున్నామని హరీష్ రావు నువ్వు రాజీనామా చేస్తున్న మాట నిలబెట్టుకో అని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు దేవరకద్ర శాసనసభ్యులు జి మధుసూదన్ రెడ్డి అన్నారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణలో ఉనికి కోల్పోతున్న టిఆర్ఎస్ నాయకులు చేసేది ఏమీ లేక ప్రజాపాలనపై రంకె లేస్తూ దుమ్మెత్తి పోస్తున్నారని అన్నారు. ఎన్నికల సభలలో ఆగస్టు 15వ తేదీ లోపు రెండు లక్షల రుణమాఫీ చేసి రైతులను అప్పుల నుండి విముక్తి చేస్తామన్న నిలబెట్టుకున్నామని తెలిపారు. రైతుల నుంచి వస్తున్న కొన్ని టెక్నికల్ సమస్యలు ఉన్నాయని రైతు వేదికల దగ్గర మండల వ్యవసాయ శాఖ అధికారులను ఏర్పాటు చేశామని సమస్యలు పరిష్కరించి అందరికీ రుణమాఫీ చేస్తామని తెలిపారు. ఇందుకోసమే ప్రభుత్వం 31 కోట్ల రూపాయలు కేటాయించిందన్నారు. ప్రస్తుతం 22 లక్షల 38,740 మంది రైతులకు 17 కోట్ల 39 లక్షల రూపాయలు రుణమాఫీ చేసినట్లు వారు వెల్లడించారు.హరీష్ రావు ప్రస్తుతం రాజీనామా చేస్తే సిద్దిపేట నుండి గెలవననే భయంతోటి కాంగ్రెస్పై ర్యాంకిలేస్తున్నారని వారు అన్నారు. ఇప్పటికైనా ఈ నాయకుల ఆరోపణలు మానుకోకపోతే ప్రజాక్షేత్రంలో తగిన బుద్ధి చెప్పవలసి వస్తాదని హెచ్చరించారు. రాష్ట్రంలో గజదొంగుల మాటలు ప్రజలు నమ్మొద్దని కాంగ్రెస్ ప్రజా పాలల్లో అందరికీ న్యాయం జరుగుతుందని వారు తెలిపారు. మీరు చేసిన తప్పులని విచారణ చేసి మిమ్మలని జైలుకి పంపిస్తామని తెలిపారు.ఇప్పటికే రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ బిజెపిలో విలీనం అవుతుందని వార్తలు వస్తున్నాయని, మిగిలిపోయిన ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలోకి రావడం ఖాయమని తెలిపారు. సమావేశంలో పీసీసీ కార్యదర్శి వినోద్ కుమార్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్‌గౌడ్ లక్ష్మణ్‌యాదవ్ నాగిరెడ్డి ఫయాజ్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలి



నవతెలంగాణ-పెబ్బేరు

ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలని రైతు సంఘం జిల్లా నాయకుడు వెంకటస్వామి రాష్ట్రప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం తెలంగాణ రైతు సంఘం (ఏఐకేఎస్) గుమ్మడం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో రూ.2 లక్షల రుణమాఫీ కాని రైతులతో కలిసి రైతు వేదిక ఎదుట నిరసన తెలిపి వ్యవసాయ విస్తరణ అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సం దర్భంగా రైతు సంఘం జిల్లా నాయకుడు వెంకటస్వామి మాట్లాడుతూ మూడో విడత రుణమాఫీలో చాలామంది రైతుల పేర్లు రాలేదన్నారు. గతంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రేషన్ కార్డు సంబంధంలేకుం డా అందరికీ రుణమాఫీ చేస్తామని ప్రభుత్వం ప్రకటించినా లక్షకుపైగా ఉన్న అనేక మంది రైతులకు ఇప్పటి వరకు మాఫీ కాలేదన్నారు. ఏ నిబంధనలను పాటించకుండా ప్రతి రైతుకు రూ.2లక్షల లోపు అందరికీ రుణమాఫీ చేయాలని వారు డిమాండ్ చయాలని లేకుంటే రైతులతో కలసి పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతులు రవీందర్ నాయక్, కృష్ణయ్య, బాబు, రాజు, వెంకటస్వామి, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

హమాలీ సంఘం అధ్యక్షుడికి సన్మానం

నవతెలంగాణ- వనపర్తి



గంజ్ హమాలీ సంఘ అధ్యక్షుడు ఆడెం చంద్రయ్యను మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి శని వారం తననివాసంలో సన్మానిం చారు. ఈ సం దర్భంగా మాట్లా డుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హ యాంలో కార్మికుల సంక్షేమం కోసం అనేక పథకాలు రూపొందించారని, స్థాని కంగా సంఘాలకు కమ్యూనిటీ హాల్స్, విశ్రాంతి గదులు ఏర్పాటు చేసి అన్ని విధాలుగా అండగా ఉన్నామన్నారు. భవిష్యత్తులో కూడా కార్మికుల సంక్షేమంపై దృష్టి సారిస్తామన్నారు. ఈ కార్య క్రమంలో వాకిటి శ్రీధర్, నందిమల్ల అశోక్, చిట్యాలరాము, కార్మిక సంఘం నాయకులు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలపై దాడులను పట్టించుకోని ప్రభుత్వాలు

• సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జాన్‌వెస్లీ

అమరచింత: రోజు రోజుకు మహిళలపై దాడులు పెరిగిపోతున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తు న్నాయని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ అన్నారు. శనివారం అమరచింత మండల కేంద్రంలోని జీఎస్ భవనంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న దాడులు, అత్యా చారాలను అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. కలకత్తాలో జూనియర్ వైద్యురాలిపై సామూహికంగా అత్యాచారం చేసి హత్య చేసిన దోషులను గుర్తించకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నాయన్నారు. తక్షణ మే కేంద్ర ప్రభుత్వం ఫాస్ట్ ట్రాక్ కోర్టుని ఏర్పాటు చేసి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణపై కేంద్ర ప్రభుత్వం పార్ల మెంట్‌లో బిల్లును ప్రవేశపెట్టి ఆమోదింప చేయాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాల న్నింటిని అమలు చేయాలని జాన్ వెస్లీ డిమాం డ్ చేశారు. రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ప్ర భుత్వం నిరుద్యోగులను మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగ ఖాళీల అన్నిటిని భర్తీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. జూరాల ప్రాజెక్టులో పేరుకుపోయిన పూడికను తీసివేసేటట్లు ప్రభుత్వం ప్రయత్నం చేయాలన్నారు.

అమరచింత మున్సిపాలిటీలలోని దుంపాయి గుంటలో ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్ల పట్టాలు ఇచ్చి 27 ఏళ్లు కావస్తున్న ప్రభుత్వం ఇప్పటివరకు లబ్ధిదారులకు పొజిషన్ సర్టిఫికెట్లు ఇవ్వలేదన్నారు. ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి స్పందించి నిరుపేదలకు దుంపాయి కుంటలో ఇళ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు. అర్హులకు న్యాయం చేయకపోతే ఆందోళన కార్యక్రమాన్ని ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి జి.ఎస్. గోపి, మండల నాయకులు ఆర్.ఎస్. రమేష్, బి.వెంకటేష్, అజయ్, బుచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించండి

• ఐద్వా జిల్లా కమిటీ సభ్యులు చిట్టెమ్మ, అనిత

నవతెలంగాణ- పాన్‌గల్

మహిళా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాలని ఐద్వా వనపర్తి జిల్లా కమిటీ సభ్యులు చిట్టెమ్మ, అనిత పిలుపు నిచ్చారు. శనివారం పాన్‌గల్ మండలం తండాలో ఐద్వా మహిళా సంఘం సమావేశం అనిత అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. దేశంలో మహిళలకు రక్షణ లేకుండానే పోయిందని వారిపై దాడులు జరుగుతున్నా ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. చట్టాలు ఉన్నా అమలు చేయడంలో రెండు ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు. ఈ నెల 3,4వ తేదీల్లో వనపర్తి జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఐద్వా మహాసభల్లో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి అన్ని రకాల తీర్మానాలను మహాసభ ఆమోదించడం జరిగిందన్నారు. ఈ సమస్యలపై ఐద్వా ఆధ్వర్యంలో సర్వే నిర్వహించి వాటి పరిష్కారం కోసం దశల వారి పోరాటం చేస్తామన్నారు. ఈ సమావేశంలో ఐద్వా గ్రామ కార్యదర్శి శాంతమ్మ, ఉపాధ్యక్షురాలు సాలమ్మ, సాయి కార్యదర్శి చిలకమ్మా మాణిక్యమ్మ, కోశాధికారి పద్మ తదితరులు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న ఫోన్ రికవరీ

నవతెలంగాణ-ఆత్మకూరు



బాధితుడికి ఫోన్ అందజేస్తున్న ఎస్సై

పోగొట్టుకున్న ఫోన్‌ను రికవరీ చేసి బాధితుడికి అందజేసినట్లు ఎస్సై నరేందర్ శనివారం తెలిపారు. ఆయన వివరాల మేంకు ఆత్మకూరు పట్టణానికి చెందిన చిన్న మధు గత మార్చి18 వతేదీన పట్టణంలోని తన షాపులో ఫోన్ పెట్టి బయటకు వెళ్ళి వచ్చి చూడాగా ఫోన్ కనిపించక పోవడంతో వెంటనే ఆత్మకూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు అందుకున్న పోలీసులు సీఈఐఆర్ అప్లికేషన్ ద్వారా ట్రేస్ చేసి పట్టుకొని బాధితుడికి ఫోన్ అప్పగించినట్లు ఎస్సై తెలిపారు.

ప్రజల భాగస్వామ్యంతోనే పాఠశాలల అభివృద్ధి

• మండల విద్యాధికారి జయరాములు



పేరెంట్ టీచర్స్ మీటింగ్‌లో మాట్లాడుతున్న ఎంఈవో

నవతెలంగాణ-పెబ్బేరు

ప్రజల భాగస్వామ్యంతోనే పాఠశాలలో అభివృద్ధి సాధ్యమని మండల విద్యాధికారి జయరాములు అన్నారు. పెబ్బేరు మున్సిపాలిటీలోని చెంచువాడ ప్రాథమిక పాఠశాలలో శనివారం ప్రధానోపాధ్యాయుడు దాసరి చిన్నరాములు అధ్యక్షతన నిర్వహించిన పేరెంట్స్ టీచర్స్ మీటింగ్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ఉపాధ్యాయులు, సమాజం కృషిచేయాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ప్రతినెల ఒక్కసారైనా పాఠశాలను సందర్శించి విద్యార్థుల ప్రగతిపైన, ఉపాధ్యాయుల పనితీరు, పాఠశాలలోని సమస్యలను పరిశీలించి సమస్యల పరిష్కారం కోసం ఉపాధ్యాయులతో చర్చించాలన్నారు. మధ్యాహ్న భోజన సిబ్బంది మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అంది ంచాలన్నారు. పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఉన్నందున తల్లిదండ్రులు విజ్ఞప్తి మేరకు డిప్యూటేషన్‌లో భాగంగా ఒక ఉపాధ్యాయుడిని నియమిస్తామని తెలిపారు. పేటీఎం సమావేశ వివరాలను తెలంగాణ స్కూల్ ఎడ్యుకేషన్ యాప్‌లో వెంటనే నమోదు చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో ఏపీసీ చైర్‌పర్సన్ పార్వతి శివసాయి, ఉపా ధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

నవతెలంగాణ- వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా కేంద్రంలోని 3,5,12,16,21,23,26 వార్డులకు చెందిన వారికి మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను శనివారం ఎమ్మెల్యే ఆదేశాల మేకు స్థానిక కాంగ్రెస్ నాయకులు లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 10 లక్షల 86 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధిత కుటుంబాల ఇంటికి వెళ్లి అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చీర్ల విజయ చందర్, మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్ , వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ, లక్కాకుల సతీష్, కౌన్సిలర్లు బి వెంకటేశ్వర్లు, సత్యం సాగర్, నక్క రాములు, లక్ష్మి రవి యాదవ్, సత్తెమ్మ శరవంద, చంద్రకళ ఎల్ఐసి కృష్ణ , సుమిత్ర, యాదగిరి, భువనేశ్వరి శ్యామ్ ,జంపన్న, భాషా, నాయక్ ,వినోద్, మాజీ కౌన్సిలర్ కృష్ణ బాబు, డి.వెంకటేష్, బొంబాయి మన్యం తదితరులు పాల్గొన్నారు.

ఓటరు జాబితాలో తప్పులుండొద్దు

• కలెక్టర్ ఆదర్శ్ సురభి

నవతెలంగాణ-వనపర్తి

తప్పులు లేకుండా ఓటరు జాబితా తయారు చేయాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. శనివారం తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎలక్టారోల్ అధికారి సుదర్శన్ రెడ్డి జిల్లా కలెక్టర్లతో ఎస్ఎస్ఆర్‌పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలక్టరల్ రోల్‌లో తప్పులు లేకుండా తయారు చేసేందుకు బీఎల్ఓలు ఇంటింటికీ వెళ్లి విచారణ చేయాలన్నారు. వారికి అందుకు అవసరమైన శిక్షణ ఇవ్వాలని సూచించారు. చనిపోయిన, షిఫ్టింగ్ అయిన ఓటర్లను జాబితా నుంచి తొలగించి, కొత్త ఓటర్లను జాబితాలో చేర్పించే విధంగా అవగాహన కల్పించాలన్నారు. బీఎల్ఓలు ఇంటింటి సర్వే రిజిస్టర్ నిర్వహిస్తూ మొబైల్ యాప్‌లో వివరాలు అప్లోడ్ చేయాలని సూచించారు. 1-1-2007 కంటే ముందు జన్మించిన వారు ఓటరుగా నమోదు కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ సురభి తహసీల్దార్లు, ఆర్డీఓలతో సమావేశం నిర్వహించి ఓటరు జాబితా రూపొందించడంపై అవగాహన కల్పించారు. ఏఈఆర్‌ఓలు ఎలక్టరల్ రోల్ మ్యాన్యువల్ క్షుణ్ణంగా చదివి, అందులో ఉన్న నిబంధనలు అర్థం



వీసీలో మాట్లాడుతున్న రాష్ట్ర ప్రధాన ఎలక్టారోల్ అధికారి

చేసుకుంటే తమ బాధ్యతలు సులువుగా నిర్వర్తిం చవచ్చన్నారు. ఎలక్టర్‌కు, ఓటరుకు ఉన్న తేడా ఏంటి, పార్ట్ అంటే ఏమి టీ పోలింగ్ స్టేషన్ అంటే ఏమిటీ, ఏఈఆర్ఓ బాధ్యతలు ఏంటి రిటర్నింగ్ అధికారి బాధ్యతలు ఏంటి అనే వివరాలు స్పష్టంగా తెలియజేశారు. ఫారం 6,7,8 లో ఉన్న అంశాలపై అవగాహన కల్పించారు. రెండు మూడు రోజుల్లో బీఎల్ఓలు, బీఎల్ఓ సూపర్‌వైజర్లకు శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. బీఎల్ఓలకు ఎలక్టరల్‌రోల్ తో పాటు పోలింగ్ స్టేషన్ పార్ట్ కలర్ జిరాక్స్ కాపీ ఇవ్వాలన్నారు. దరఖాస్తు ఫారంలో ఎలక్టర్ పూర్తి చిరునామా ఉండే విధంగా చూసుకోవాలన్నారు. ఎలక్టరల్ రోల్ లో 20 సంవత్సరాల కాలంలో ఏదైనా ఎన్నికల్లో పోటీ చేసిన ఎలక్టర్, ఉద్యోగులు, న్యాయవాదులు, జర్నలిస్టుల పేర్లు ఉంటే మార్క్ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఎం. నగేష్, ఆర్డీఓ పద్మావతి, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.



జిల్లా అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ ఆదర్శ్ సురభి

పోడు రైతుల సమస్యల పరిష్కారం

జిల్లాలో పోడు భూములకు పట్టాలిచ్చిన రైతుల సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. శనివారం రాష్ట్ర అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి అనసూయతో కలిసి జిల్లా కలెక్టర్లు, అటవీ శాఖ అధికారులు, ఎమ్మెల్యేలతో పోడు భూముల సమస్యలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోడు పట్టాలిచ్చిన రైతుల సమస్యలు తెలుసుకొని పరిష్కరించాలని, ఇచ్చిన పట్టాలిచ్చిన భూములకు హద్దులు చూపించాలని కలెక్టర్లకు సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సురభి వనపర్తి జిల్లా లో 419 దరఖాస్తులు ఆమోదించి 474 ఎకరాలకు పోడు పట్టాలు ఇచ్చినట్లు తెలిపారు. పోడు పట్టాలు పొందిన రైతుల సమస్యలు ఏమైనా ఉంటే అటవీ శాఖ, ట్రైబల్ వెల్ఫేర్ శాఖల అధికారులతో సమన్వయం చేసుకొని పరిష్కరిం చేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా అటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డి, జిల్లా షెడ్యూల్డు తెగల అభివృద్ధి అధికారి నుషిత తదితరులు పాల్గొన్నారు.

దోషులను కఠినంగా శిక్షించాలి

• గ్రామీణ వైద్యుల సంఘం డిమాండ్

నవతెలంగాణ-పెబ్బేరు

పశ్చిమ బెంగాల్ రాష్ట్రం కోల్‌కత్తాలో వైద్య విద్యార్థినిపై లైంగిక దాడికి పాల్పడి హత్య చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షిం చాలని మండల గ్రామీణ వైద్యుల సంఘం అధ్యక్షుడు కే.ఎం.భాష డిమాండ్ చేశారు. శనివారం గ్రామీణ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో జూనియర్ డాక్టర్‌పై లైంగికదాడి, హత్యను నిరసిస్తూ స్థానిక సుభాష్ చౌరస్తాలో ఆందోళన చేపట్టారు. ముందుగా వైద్య విద్యార్థిని చిత్రపటానికి నివాళులర్పించారు. అనతరం వారు మాట్లాడుతూ ఇలాంటి ఘటనలను ప్రతి ఒక్కరు ఖండించాలన్నారు. నేరస్థులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వైద్యులు నారాయణ, వీరయ్య, సలీం, నాగరాజు, రవి పాల్గొన్నారు.



పెబ్బేరులో నిరసన వ్యక్తం చేస్తున్న గ్రామీణ వైద్యులు

ఆత్మకూరులో..

ఆత్మకూరు: ఇండియన్ మెడికల్ అసోంయేషన్ పిలుపుమేరకు శనివారం ఆత్మకూర్, అమరచింత మండలాల డాక్టర్స్ అసోసియేషన్, దయాగ్నోస్టిక్ సెంటర్స్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఆత్మకూర్ పట్టనంలోని గాంధీ చౌక్‌లో నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ వైద్య విద్యార్థినిపై జరిగిన దాడిని ఖండిస్తున్నామన్నారు. వైద్యులకు ప్రభుత్వాలు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం విద్యా ర్థిని చిత్రపటానికి కొవ్వొత్తులతో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు రాఘవేందర్ గౌడ్, ప్రశాంత్, ముజీద్, అనిల్, దయాగ్నోస్టిక్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు తిలక్ గౌడ్, శ్రీనివాసులు, బాబ్జి, శ్యామ్, వెంకట్, అనిల్, రాజేష్ రాజకుమార్, చరణ్, బాలు, ప్రతిభ, వికాస్ పారామెడికల్ కాలేజీ విద్యా ర్థులు పాల్గొన్నారు.



ఆత్మకూరులో నిరసన వ్యక్తం చేస్తున్న వైద్యులు, దయాగ్నోస్టిక్ సెంటర్ల నిర్వాహకులు

ఐకేపీ వీవోఏలను ఉద్యోగులుగా గుర్తించాలి

• సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి రమ



సమావేశంలో మాట్లాడుతున్న రమ

నవతెలంగాణ-వనపర్తి

ఐకేపీ వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.వి. రమ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని యాదవ భవనంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు వి.వెంకటయ్య అధ్యక్షతన ఐకేపీ వీవోఏ ఉద్యోగ సంఘం జిల్లా విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఐకెపి వివోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని, గ్రేడింగ్ తో సంబంధం లేకుండా వేతనాలు ఇవ్వాలని ఆన్లైన్ మీటింగ్లు రద్దు చేయాలని, డ్రెస్ కోడ్ అమలు చేయాలని, రాజకీయ కక్షతో తొలగించిన ఐకెపి వీవోఏలను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, ప్రమాద బీమా మరియు ఆరోగ్య భీమా కల్పించాలని, పెండింగ్‌లో ఉన్న ఐదు నెలల వేతనాలను ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆత్మకూరు ఏపీఎం వీవోఏలా వేతనం ఓల్డ్‌లో పెట్టించారని వెంటనే వారి అకౌంట్లో డబ్బులు వేయాలని, శ్రీనిధి నుంచి ఇన్సెంటివ్ త్వరగా విడుదల చేయాలని, కాం గ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆగస్టు 28న రాష్ట్ర వ్యాప్తంగా పీడీ ఆఫీస్ ముందు ధర్నా చేయాలని పిలుపు నివ్వడం జరిగిందన్నారు. ధర్నాలో వనపర్తి జిల్లాలో లోని వీవోఏలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐకెపి వివోఏ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాష్ట్ర కోశాధికారి సుమలత, రాష్ట్ర నాయకులు ఆంజనేయులు, మల్లన్న, వనపర్తి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మండ్ల రాజు, పుట్ట ఆంజనేయులు, ఐకెపి వివోఏ ఉద్యోగుల సంఘం కార్యదర్శి ఈశ్వరమ్మ, దేవేందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ శాంతన్న, శీను, ఈశ్వర్, అలివేల, నరసింహ తదితరులు పాల్గొన్నారు.



సమావేశానికి హాజరైన ఐకేపీ వీవోఏలు

ఎవరు గెలిచినా స్వాగతిస్తాం

నవతెలంగాణ- ఆత్మకూరు

మండల యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో ఐదుగురు అభ్యర్థులు పోటీల్లో ఉన్నారని వారిలో ఎవరు గెలిచినా స్వాగతిస్తామని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పరమేష్, పట్టణ అధ్యక్షుడు నల్లగొండ శ్రీనివాసులు, మాజీ మండల అధ్యక్షుడు రహమతుల్లా అన్నారు. శనివారం వారు ఆత్మకురు పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో వర్గా విభేదాలు లేకుండా స్నేహపూర్వక వాతావరణంలో యువజన సంఘం ఎన్నికల్లో పాల్గొనాలని పార్టీ నాయకులు, కార్యకర్తలకు సూచించారు.

పోటీల్లో పిన్నెంచర్ల హరీష్, ఖానాపురం వంశీ, తిప్పడం పల్లి భాస్కర్, ఆరేపల్లి రవి, పిన్నిచెర్ల కృష్ణకాంత్ ఉన్నారన్నారు. వారిలో ఎవరు గెలిచినా పార్టీ అభివృద్ధికి పాటు పడాలని కోరారు.

శాఖాపూర్‌లో వైద్య బృందం పర్యటన

నవతెలంగాణ- పాన్‌గల్

మండలంలోని శాఖాపూర్ గ్రామంలో శనివారం వైద్య బృందం పర్యటించింది. ఈ సందర్భంగా వారు మురుగు కాలువలను పరిశీలించి గ్రామంలో నెలకొన్న పారిశుధ్యంపై గ్రామ కార్యదర్శి, సంబంధిందిత అధికారులకు ఫిర్యాదు చేసినట్లు వైద్య అధికారి చంద్రశేఖర్ తెలిపారు. ఇంటి పరిసరాల్లో మురుగు నీరు నిలిచి ఉండడంతో దోమలు అధికమై ప్రజలు రోగాలు పడే అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా, వంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉందన్నారు. వారం రోజుల్లో గ్రామంలోని పరిశుభ్యాన్ని తొలగించి వ్యాధులు ప్రభలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామ కార్యదర్శికి సూచించారు. కార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్ రామయ్య సూపర్వైజర్లు, ఏఎన్ఎం, ఆశ కార్యకర్త తదితరులు పాల్గొన్నారు.

నల్లచెరువు అలుగులకు శాశ్వత పరిష్కారం చూపండి

నవతెలంగాణ-పెబ్బేరు

పెబ్బేరు మండలం పరిధిలోని సూగూరు గ్రామం లో రైతుల జీవనాధారం అయినా నల్ల చెరువు కుడి, ఎడమ అలుగులు గురువారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. ఈ విషయాన్ని గ్రామస్తులు, రైతులు మాజీ సర్పంచ్ జూదం వెంకటేష్ దృష్టికి తీసుకురావడంతో ఆయన ఇరిగేషన్ అధికారులకు సమాచారం ఇచ్చి ఘటన స్థలానికి వెళ్లి రైతుల సహకారంతో చెరువు నుంచి నీరు వెళ్లకుండా తాత్కాలికంగా పనులు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయకట్టు రైతు లు మాట్లాడుతూ ప్రతి ఏటా దుండగులు తూములను ధ్వంసం చేస్తు న్నారని వీటికి శాశ్వత పరిష్కారం చూపాలని ఇరిగేషన్ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఏఈ కిషోర్, జూనియర్ అసిస్టెంట్ నవీన్, ముదిరాజ్ సంఘం ప్రెసిడెంట్ పెద్ద వెం కటయ్య సుక్క బాలస్వామి, చింతల్లయ్య, గొడుగు బాలయ్య బాలస్వామి,గొడుగు శివన్న,ఎల్లాస్వామి, బిచ్చాన్న తదితరులు పాల్గొన్నారు.



ఆంజనేయులు ఆశయాలను కొనసాగించాలి

• సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జాన్‌వెస్లీ



ఆంజనేయులు స్మారక స్తూపం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

నవతెలంగాణ-అమరచింత

కామ్రేడ్ ఆంజనేయులు ఆశయాలను కొనసాగించాలని సీపీఎం రాష్ట్ర కార్య వర్గ సభ్యుడు జాన్‌వెస్లీ అన్నారు. అమరచింత పట్టణంలో సీపీఎం ఆధ్వర్యంలో ఆంజనేయులు 32వ వర్ధంతి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జాన్ వెస్లీ హాజరై ఆంజనేయులు స్మారక స్తూపానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం జాన్‌వెస్లీ మాట్లాడుతూ భూస్వాములకు వ్యతిరేకంగా, ప్రజా, రైతాంగ సమస్యలపై పోరాటం చేసిన వ్యక్తి ఆంజనేయులని కొనియాడారు. చిన్నతనంలోనే విప్లవ పంతా ఎంచుకొని ప్రజా సమస్యలపై ఉద్యమించిన పోరాట యోధుడన్నారు. అంజనేయులు ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి జి.ఎస్.గోపి, సీపీఎం నాయకులు ఆర్ఎస్.రమేష్, వెంకటేష్, బుచ్చన్న, డి. నంసింహ, రఘు, సుజ్ఞానం తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సహకారంతో రోడ్డు మరమ్మతు



రోడ్డుపనులు ప్రారంభిస్తున్న కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-పెబ్బేరు

ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సహకారంతో శ్రీరంగాపూర్ మండలంలోని కంబాలాపురం పాతూరి ఆంజనేయస్వామి ఆలయం రోడ్డు మరమ్మతు పనులు శనివారం మండల కాంగ్రెస్ నాయకుడు బీరం రాజశేఖర్ రెడ్డి ప్రారంభించారు . గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు బీరం రాజశేఖర్ రెడ్డి ఆలయం వరకు రోడ్డు మరమ్మతు పనులు చేపట్టాలని ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డిని కోరగా వెంటనే రోడ్డు మరమ్మతు పనులు చేపట్టాలని గ్రామ కాంగ్రెస్ కన్వీనర్ మల్లేష్‌ను ఆదేశించాడు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఈ.కురుమన్న, జె.ఆశన్న, మల్లేష్, నరేష్ కుమార్‌రెడ్డి, మాజీ సర్పంచ్ నాగయ్య, బోయ కృష్ణయ్య, కొండయ్య లక్ష్మయ్య, గంగాధర్, తెలుగు రాజు, నగేష్, మౌలాలి, భరత్, తెలుగు రాజు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-పెబ్బేరు

పెబ్బేరు మండలంలోని వైశాఖపూర్ గ్రామానికి చెందిన మత్స్యకారుడు పుట్ట ఉషన్ శనివారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మత్స్య సహకార సంఘం సభ్యులు సంతాపం వ్యక్తం చేసి బాధిత కుటుంబానికి రూ.10వేల ఆర్థిక సాయం చేశారు. అలాగే గ్రామ నాయకుడు ఎం.గోవిందనాయుడు ఉషన్ మృతి విషయం ఎమ్మెల్యే మేఘారెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఆయన బాధితకుటుంబానికి సానుభూతితెలిపి స్థానిక నాయకుల ద్వారా రూ.5వేలు అందజేశారు. ఈ కార్యక్ర మంలో మత్స్యకార సహకార సంఘం అధ్యక్షుడు సంద చెన్నయ్య, కార్యదర్శి గువ్వల కతాలు, మత్స్యకారులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
ఆదివారం | ఆగస్టు 18, 2024 | www.navatelangana.com

సీజనల్ వ్యాధులపై విద్యార్థులకు అవగాహన

- జిల్లా వైద్యాధికారి డాక్టర్ స్వరాజ్యలక్ష్మి



నవతెలంగాణ-కందనూలు

నాగర్‌కర్నూల్ పట్టణంలోని మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలో సీజనల్ వ్యాధులు, వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, పరిశుభ్రమైన ఆహార పదార్థాలు వంటి విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా డాక్టర్ స్వరాజ్యలక్ష్మి, జిల్లా వైద్యాధికారి, డాక్టర్ వెంకట దాస్, డిప్యూటీ జిల్లా వైద్యాధికారి పాల్గొని విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత పట్ల, ఆహారపు అలవాట్ల పట్ల, పరిసరాల పరిశుభ్రత పట్ల అదేవిధంగా సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. అనంతరం పాఠశాలలోని కిచెన్ గదిలోకి వెళ్లి ఆహార పదార్థాల నాణ్యతను, పరిశుభ్రతను పర్యవేక్షించి తగు సూచనలు సలహాలను అందజేశారు. కార్యక్రమంలో ఆర్.శ్రీనివాస్ అసిస్టెంట్ మలేరియా అధికారి, పి.నరసింహ హెల్త్ ఎడ్యుకేటర్, ఫషోద్దీన్ ఎంపీహెచ్ ఈవో, రేనయ్య డీపీఓ, రాజవర్ధన్ రెడ్డి ఇతర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

గెస్ట్ లెక్చరర్ల డిమాండ్లు పరిష్కరించాలి

- బీఎస్పీ జిల్లా అధ్యక్షులు బండి పృథ్వీరాజ్



నవతెలంగాణ-కందనూలు

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 405 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న 1654 మంది గెస్ట్ లెక్చరర్ల సమస్యలు పరిష్కరించాలని బీఎస్పీ జిల్లా అధ్యక్షులు బండి పృథ్వీరాజ్ కోరారు. జిల్లా కేంద్రంలోని గాంధీ పార్క్‌లో శనివారం చేపట్టిన నిరాహార దీక్షకు బీఎస్పీ జిల్లా అధ్యక్షులు బండి పృథ్వీరాజ్, బీఎంపీ పార్లమెంట్ ఇంచార్జ్ గడ్డం విజయ్, బహుజన సంఘాల నాయకులు సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గెస్ట్ లెక్చరర్ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలన్నారు. అర్ధాంతరంగా వారిని తొలగించడం చట్ట విరుద్ధమన్నారు. ఇలా తొలగిస్తే విద్యార్థుల భవిష్యత్తు ఏంటన్నారు. పేద నిరుపేద తల్లిదండ్రుల పిల్లలు ప్రభుత్వ కళాశాలలో విద్యను అభ్యసిస్తున్నారు. కానీ వారికి బోధన చెప్పే గురువులకు భద్రత కరువైందన్నారు. దశబ్ద కాలంగా పనిచేసిన వారికి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీని అమలు చేయాలన్నారు. డిమాండ్లు తక్షణమే పరిష్కరించాలని లేని ఎడల పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని ప్రభుత్వానికి హెచ్చరించారు. కార్యక్రమంలో బీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామకృష్ణ, బీఎస్పీ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి కళ్యాణ్, బీఎంపీ జిల్లా నాయకులు నరేందర్, అతిథి అధ్యాపక సంఘం జిల్లా అధ్యక్షులు కావలి కృష్ణ, జిల్లా కార్యదర్శి రవీందర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ గంధం నాగరాజు, పురుషోత్తం రావు, జిల్లా మహిళా కన్వీనర్ రాణి, పావని, పరమేశ్వరి, స్వప్న, రామారావు, రామకృష్ణ, శ్యాంసాగర్, రాములు, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

అత్యాచారాలను అరికడదాం

- ఏఐవైఎఫ్‌జిల్లా అధ్యక్షులు దేశ మౌని ఆంజనేయులు



నవతెలంగాణ-తెలకపల్లి

మహిళలపై జరుగుతున్న హత్యాచారాలను, ఆగడాలను అరికడదామని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు దేశామోని ఆంజనేయులు, జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రేమ్‌కుమార్‌లు అన్నారు. శనివారం మహిళలపై జరుగుతున్న అత్యాచారాలకు, ఇటీవల కోల్కత్తాలో ట్రైనీ డాక్టర్ పై జరిగిన అత్యాచారానికి నిరసనగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొన్న స్వాతంత్ర భారత స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు అయినా ఆడపిల్లలకు రక్షణ కల్పించలేనిది స్వతంత్ర్యం అందరూ మహిళా చట్టాలని వచ్చిన ఏమీ లాభం మహిళలకు రక్షణ లేని చట్టాలు ఎందుకన్నారు. కార్యక్రమంలో మండల హై స్కూల్ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

నల్ల బ్యాడ్జీలు ధరించి వైద్య సిబ్బంది నిరసన



నవతెలంగాణ-బిజినేపల్లి

కోల్కత్తాలో పీజీ విద్యార్థిపై జరిగిన అమానుష ఘటనకు వ్యతిరేకంగా శనివారం మండలంలోని పాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేసే వైద్య సిబ్బంది నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. డాక్టర్ అంటే నడివచ్చే దేవుడిగా కీర్తించపడుతుంటే కొందరు దుర్మార్గులు వారిని కూడా వదిలిపెట్టకుండా పాశవికంగా హత్యాచారం చేయడం హేయనీయమని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. మరోసారి ఇలాంటి ఘటనలు పునారావృత్తం కాకూడదంటే నింధితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డెంటల్ డాక్టర్ సత్యలక్ష్మి, ఆరోగ్య సిబ్బంది అశోక్ రెడ్డి, శ్రీశైలం, మౌలాలి, రామకృష్ణ, సుజాత, తదితరులు ఉన్నారు.

పాఠశాలలలో విద్యార్థుల రక్షాబంధన్



నవతెలంగాణ-తెలకపల్లి

మండల కేంద్రంలోని సిద్ధార్థ మోడల్ స్కూల్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తదితర పాఠశాలలో శనివారం రక్షాబంధన్‌ను విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఒకరికి ఒకరు రాఖీ కట్టుకుని నేను నీకు రక్ష నాకు నీవు రక్ష మనందరం దేశానికి రక్ష అంటూ నినాదాలు చేసి రాఖీ కట్టుకున్నారు. ఈ పండుగ విశిష్టత గురించి ఆయ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, శివ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మున్నాసాద్ భోగి బండారు



నవతెలంగాణ-వెల్దండ

మండల పరిధిలోని శిలోనిబండ తండాలో శిలోనిబండ తండాలో మున్నాసాద్ వేడుకలలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు సుంకి రెడ్డి వరప్రసాద్ రెడ్డి, నాయకులు సంజీవ్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తండా గిరిజనులు వారి ఆచార సంప్రదాయం ప్రకారం వేడుకలకు వచ్చిన వారికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా ఉత్సవాలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మంగ్లి టాక్యా నాయక్, మణిపాల్, అలీ, రమేష్, హన్మంతు, గోపాల్, మొత్య, రమేష్ నాయక్, మల్లయ్య, కొండల్ యాదవ్, వినోద్, సురేష్, మూణ్య, లచ్చిరాం తదితరులు పాల్గొన్నారు.

పిడుగు పడి 24 మేకల మృత్యువాత



నవతెలంగాణ-అచ్చంపేట

అమ్రాబాద్ మండలంలోని పరిసర ప్రాంతాలలో మధ్యాహ్నం భారీ వర్షం కురిసింది. గ్రామాలలోని అంతర్గత రోడ్లు జలమయమయ్యాయి.పంట పొలాలు వరద నీటిలో మునిగిపోయాయి. బీ కే తిరుమలాపురం గ్రామంలో పిడుగు పడి అదే గ్రామానికి చెందిన శ్రీశైలం అనే వ్యక్తికి సంబంధించిన 24 మేకలు మృతి చెందాయి. భారీ వర్షం రావడంతో మేకలను ఒక చెట్టు కింద ఉంచాడు. మేకల కాపరి మరొక చోటికి వెళ్ళాడు.పిడుగుపాటుకు మేకలు చెల్లాచెదురుగా పడ్డాయి.

అన్నా చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రక్షాబంధన్ : కలెక్టర్



నవతెలంగాణ-కందనూలు

అన్నా చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రక్షాబంధన్ అని కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. సోమవారం రక్షాబంధన్‌ను పురస్కరించుకొని కలెక్టర్‌కు చిన్నారులు కలెక్టర్ ఛాంబర్‌లో రాఖీలు కట్టినారు. అదే విధంగా వివిధ శాఖల అధికారులకు విద్యార్థులు రాఖీలు కట్టారు. అనంతరం చిన్నారులతో కాసేపు ఆత్మీయంగా ముచ్చటించారు. బాగా చదువుకుంటున్నారా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ సోమవారం రాఖీ పండుగ సందర్భంగా జిల్లాలోని మహిళా సోదరీ మణులందరికీ కలెక్టర్ హృదయ పూర్వక రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. అన్నా చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రక్షాబంధన్ అని అన్నారు. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా సాధికారిత సాధించేందుకు ప్రతి సోదరుడు, మహిళా సోదరీమణులకు చేయూతనందించేందుకు ప్రతి సోదరుడు కృషి చేయాలని ఆయన ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఆత్మీయుల మధ్య ఐకమత్యానికి పరస్పర చిహ్నంగా రాఖీ పండుగ జరుపుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ అధికారి రోహిత్, ఓపీడీ, డీఈఓ గోవిందరాజులు, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు ఉన్నారు.

నల్లమల్ల ఘాట్‌లో ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు చేయాలి

- ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రద్ధ చూపాలి





నవతెలంగాణ-అచ్చంపేట

హైదరాబాద్ శ్రీశైలం నల్లమల్ల ఘాట్ రోడ్డులో మన్ననూరు, దోమల పెంట మార్గమధ్యలో అత్యవసర సమయంలో వైద్యం అందించే సదుపాయ కేంద్రం (ట్రామా సెంటర్) ఏర్పాటు చేయవలసిన అవసరం ఉంది. ప్రతి ఏడాది శ్రీశైలం ఘాట్ రోడ్‌లో ప్రమాదాలు జరిగి అత్యవసర సమయంలో వైద్యం ఉందిక చనిపోయిన సంఘటనలు ఎన్ని ఉన్నాయి. శ్రీశైలం వెళ్లే భక్తులు, యాత్రికులు, సందర్శకులు, పర్యాటకులతో ఈ రోడ్డు ఎప్పుడు వాహనాలతో రద్దీగా ఉంటుంది. సెలవు రోజుల్లో, పండగల సందర్భంలో మరింత రద్దీగా ఉంటుంది. ఐదు, పది కిలోమీటర్ల దూరం వాహనాలు ట్రాఫిక్ జామ్ అవుతాయి. వారం రోజుల క్రితం శ్రీశైలం ప్రాజెక్టు గేట్లు ఎత్తినప్పుడు ఐదు కిలోమీటర్ల వరకు వాహనాలు ట్రాఫిక్ జామ్ అయిన పరిస్థితిని చూశాం. మన్ననూరు నుంచి వట్టువర్లపల్లి 30 కిలోమీటర్లు ఉంటుంది. మధ్యలో ఎక్కడ కూడా ఊర్లు లేవు. సెల్‌ఫోన్ సిగ్నల్ సక్రమంగా ఉండదు. ఏదైనా ప్రమాదం జరుగుతే వటువర్లపల్లి ఆస్పత్రికి తీసుకురావడానికి గంట సమయం పడుతుంది. అక్కడ వైద్య సేవలు అంతంత మాత్రమే అందుతాయి. వటువర్లపల్లి నుంచి పాతాళగంగ మరో 20 కిలోమీటర్లు దూరం ఉంటుంది. మధ్యలో ఎక్కడ కూడా ఊర్లు లేవు. పది రోజుల క్రితం వట్టువర్లపల్లి సమీపంలో హైదరాబాద్‌కు చెందిన యువకులు స్నేహితుల దినోత్సవం రోజున ప్రాజెక్టును చూడడానికి వచ్చారు. అర్ధరాత్రి చెట్టును ఢీకొట్టారు ముగ్గురు వ్యక్తులు చనిపోయారు. ఈ సంఘటన రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కలిగించింది. ఏడాదిలో ఇలాంటి సంఘటనలు జరుగుతుంటాయి. అత్యవసర వైద్య సేవ కేంద్రం ఏర్పాటు చేస్తే ప్రమాదంలో గాయపడిన బాధితులకు సరైన సమయంలో వైద్యం మందే అవకాశాలు ఉంటాయి. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాలలో క్షత గాత్రులకు గంటలోపు వైద్యం అందిస్తే వారి ప్రాణాలను కాపాడవచ్చు. ప్రమాదం జరిగినప్పుడు అత్యవసర సమయంలో వైద్యం అందకపోవడం వలన రోడ్డు ప్రమాదాలలో మరణాల సంఖ్య పెరుగుతుందని ప్రభుత్వం గుర్తించింది.రోడ్డు ప్రమాదాలలో ప్రాణాలు కాపాడేందుకు రాష్ట్రవ్యాప్తంగా 70 ప్రాంతాలలో రామా కేర్ సెంటర్లు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఇటీవల జడ్చర్ల పర్యటన సందర్భంగా జడ్చర్ల-కర్నూల్ నేషనల్ హైవే పైన అత్యవసర వైద్యసేవల కేంద్రం ఏర్పాటు చేస్తామని తెలిపారు. హైదరాబాద్-శ్రీశైలం జాతీయ రహదారిపై కూడా అత్యవసర వైద్య సేవ కేంద్రం చాలా అవసరం ఉంటుంది. నల్లమల్ల ప్రాంతం అచ్చంపేట నియోజకవర్గంలో ఉన్న శ్రీశైలం ఘాట్ రోడ్‌లో అత్యవసర వైద్య కేంద్రం ఏర్పడి చేయడానికి స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

పోడు భూముల పంపిణీపై సమగ్ర వివరాలు ఇవ్వండి

- రాష్ట్ర అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ



నవతెలంగాణ-కందనూలు

పోడు భూముల పంపిణీపై సమగ్ర వివరాలు ఇవ్వాలని రాష్ట్ర అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. శనివారం మంత్రి సీతక్కతో కలిసి ఎమ్మెల్యేలు, కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహిచారు. పోడు వ్యవసాయం చేసే రైతుల ప్రయోజనాలు దెబ్బతినకుండా, వారి ఉపాధికి భంగం కలగకుండా అటవీశాఖ మార్గదర్శకాలను అనుసరిస్తూ పోడు భూముల రక్షణకు కృషి చేయాలని అటవీ, పర్యావరణ, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రులు కొండా సురేఖ, ధనసరి సీతక్కలు అధికారులను ఆదేశించారు. పోడు భూముల పంపిణీకి సంబంధించిన సమగ్ర వివరాలను అందించాలని కలెక్టర్లకు సూచించారు. ఆయా జిల్లాలలో ఇప్పటివరకు పోడు భూముల పట్టాల కోసం వచ్చిన క్లెయిములు ఎన్ని, వాటిలో ఎంతమందికి ఎన్ని ఎకరాల భూములకు పట్టాలు పంపిణీ చేశారు. ఇంకను ఎన్ని అర్జీలు పెండింగ్‌లో ఉన్నాయి. అందుకు గల కారణాలు ఏమిటి, పట్టాలు పొందిన వారికి భూమి హద్దులు చూపించారా తదితర వివరాలను ఒక్కో జిల్లా వారీగా అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు రెండు విడతలుగా రాష్ట్రంలో పోడు భూములపట్టాల పంపిణీ జరిగినప్పటికీ, ఇంకనూ పలుచోట్ల గిరిజనుల నుండి వినతులు వస్తున్నాయన్నారు. నిబంధనలకు అనుగుణంగా అర్హత కలిగిన కుటుంబాలకు న్యాయం చేయాల్సిన అవసరం ఉందన్నారు. పోడు భూములపై ముఖ్యమంత్రితో చర్చించి తగు నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని వెల్లడించారు. కలెక్టర్ బాదావాత్ సంతోష్, వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు పోడు భూముల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. నాగర్‌కర్నూల్ జిల్లాలోని కొల్లాపూర్, అచ్చంపేట నియోజకవర్గాల పరిధిలో పోడు భూముల్లో సుదీర్ఘ కాలం పాటు సాగు చేస్తూ జీవనం సాగిస్తున్న వారిని గుర్తించి వారికి తగిన న్యాయం జరిగేలా క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజాప్రతినిధుల సహాయ సహకారాలు తీసుకొని చర్యలు తీసుకుంటామని మంత్రులకు తెలిపారు. సమావేశంలో జిల్లా అటవీ శాఖ అధికారి రోహిత్ గోపిడి, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఫిరంగి పాల్గొన్నారు.

అర్హత కలిగిన వారికి రుణమాఫీ చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.శ్రీనివాస్






నవతెలంగాణ-తెలకపల్లి

రాష్ట్ర ప్రభుత్వం రైతులందరికీ రెండు లక్షల వరకు రుణమాఫీ చేసిందని ఇంకా లక్షలమంది రుణమాఫీ కాక ఇబ్బందులు పడుతున్నారని వారందరికీ కూడా రుణమాఫీ చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సభ్యులు ఆర్.శ్రీనివాసులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని వారు మాట్లాడుతూ రుణమాఫీ అయిన రైతులు ఒక దిక్కు ఆనందంతో ఉంటే కానీ రైతులు చాలా బాధపడుతున్నారని వివిధ కారణాలతో రుణమాఫీ కానీ రైతులకు కూడా తక్షణమే ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రుణమాఫీ అయిన రైతులకు కూడా బ్యాంకు అధి కారులు మళ్లీ లోన్లు ఇవ్వడం లేదని రైతులు బ్యాంకులో చుట్టూ తిరుగుతుంటే బ్యాంకులో డబ్బులు లేవని తిరిగి పంపిస్తున్నారని తెలిపారు. కొంతమంది రైతులు ఆన్‌లైన్‌లో ఆధార్ కార్డుల్లో పేర్లు తప్పిదాల వల్ల రుణమాఫీ కాలేదని, అలాంటి వారందరికీ రుణమాఫీ చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతాంగాన్ని కూడగట్టి ఎక్కడికి అక్కడ బ్యాంకుల ముందు ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి నందిపేట భాస్కర్, మండల కమిటీ సభ్యులు గోపాసు లక్ష్మణ్, సీనియర్ నాయకులు ముకురాల విజయ గౌడ్, హుస్సేను, భోగరాజు, లక్ష్మయ్య రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

అచ్చంపేట : రైతు రుణమాఫీ రాష్ట్రంలోని 64 లక్షల మందికి వర్తింప చేయాలని సీపీఐ(ఎం) మండ ల కార్యదర్శి ఎస్.మల్లేష్ డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలో మండల కమిటీ సమావేశం నిర్వ హించి మల్లేష్ మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు వర్ధం సైదులు, రజిత, నిర్మల, బక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

కల్వకుర్తి టౌన్ : ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు క్రాప్‌లోన్ తీసుకున్న ప్రతి రైతుకు రెండు లక్షల లోపు రుణమాఫీ చేయాలని సీపీఐ(ఎం) జిల్లా నాయకులు ఆంజనేయులు డిమాండ్ చేశారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో శనివారం సీనియర్ నాయకులు బాల్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు.ఈనెల 21న అచ్చంపేట పట్టణంలో సీపీఐ(ఎం) జిల్లాస్థాయి విస్తృత స్థాయి సమావేశం నిర్వహిస్తున్నట్లు ఈ సమావేశానికి ముఖ్య కార్యకర్తలు అందరూ తప్పనిసరి హాజరు కావాలని కోరారు. సమావేశంలో పార్టీ నాయకులు ఏపీ మల్లయ్య, మండల కమిటీ సభ్యులు సిద్ధయ్య, శేఖర్, శ్రీనివాసులు, రాజు, యాదయ్య, జగన్ తదితరులు ఉన్నారు.



రిలే దీక్షల ఫలితంగా రోడ్డు పనులు ప్రారంభించిన అధికారులు

- కమిటీ కన్వీనర్ నందిపేట భాస్కర్



నవతెలంగాణ-తెలకపల్లి

పోరాట, రిలే దీక్షల ఫలితంగా శనివారం మండల పరిధిలోని కారువంగ నుండి జమిస్తాపూర్ గ్రామం వరకు పెండింగ్‌లో ఉన్న బీటీ రోడ్డును పనులు ప్రారంభించాలని గత రెండు రోజులుగా రోడ్డు సాధన కమిటీ ఆధ్వర్యంలో 2వ రోజు కొనసాగిన రిలే నిరాహార దీక్షల భాగంగా దీక్షలతో దిగివచ్చిన సంబంధిత అధికారులు కాంట్రాక్టర్ వెంటనే పనులు ప్రారంభించినట్లు రోడ్డు సాధన కమిటీ కన్వీనర్ నందిపేట భాస్కర్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత సంవత్సరం కాలంగా వివిధ కారణాలతో మంజూరైన రోడ్డును పనులు ప్రారంభించకపోవడంతో అధికారులను ప్రజా ప్రతినిధులు అనేక సార్లు విన్నవించిన ఫలితం లేని కారణంగా తప్పని పరిస్థితుల్లో నిరాహార దీక్ష చేపట్టడం జరిగిందన్నారు దీక్షను ప్రారంభించిన 2వ రోజు వెంటనే స్పందించి అధికారులు కాంట్రాక్టర్ సమస్య ఉన్న రోడ్డు పనులను ప్రారంభించరన్నారు. కార్యక్రమానికి సహకరించిన మూడు గ్రామాల వివిధ పార్టీల నాయకులు విద్యార్థులు యువకులు సహకరించిన ప్రతి ఒక్కరికి రోడ్డు సాధన కమిటీ కృతజ్ఞత తెలిపారు. హామీకి అనుగుణంగా అధికారులు కాంట్రాక్టర్ రోడ్డు పనులను ఏ కారణం చేతనైనా మధ్యలో ఆపితే మరో పోరాటానికి సిద్ధమవుతామని ఆయన హెచ్చరించారు. ఈ దీక్షకు సంబంధిత అధికారి డీఈ గోవిందనాయక్ నిమ్మరసం ఇచ్చి హామీ ఇవ్వడంతో దీక్షను విరమించడం జరిగిందన్నారు. తిరిగి పునరావృతం అయితే ఇరు గ్రామస్తులను సమీకరించి పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.శ్రీనివాసులు రైతు సంఘం రాష్ట్ర నాయకులు గోపాస్ లక్ష్మణ్, సీనియర్ నాయకులు విజయ్ గౌడ్, రామకృష్ణ, మాజీ 10వ వార్డు మెంబర్ మామిళ్ళపల్లి లక్ష్మి, బీఎస్పీ మండల నాయకులు బాలనాగయ్య, మహిళలు, విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌లో పతకాలు సాధించాలి

- అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరీ డాక్టర్ సోలపోగుల స్వాములు

నవతెలంగాణ-కందనూలు

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌లో అత్యంత ప్రతిభ కనబరిచి పతకాలు సాధించాలని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరీ డాక్టర్ సోలపోగుల స్వాములు అన్నారు. శనివారం మెదక్ జిల్లాలోని ఇందిరాగాంధీ స్టేడియంలో జరుగుతున్న 10వ తెలంగాణ స్టేట్ సీనియర్ మెన్, ఉమెన్, అండర్-23 విభాగాలు పోటీలు జరుగుతున్నాయి. జిల్లా నుండి 10మంది క్రీడాకారులు పోటీల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులను ప్రోత్సహించి వారికి కావాల్సిన పరికరాలను అందిస్తూ రాష్ట్ర జాతీయ స్థాయిలో పతకాలు సాధించే విధంగా కృషి చేస్తున్నామన్నారు. ఇప్పటివరకు రాష్ట్రస్థాయి కాదు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో కూడా జిల్లా క్రీడాకారులు పాల్గొని అత్యంత ప్రతిభ కనబరిచారని గుర్తు చేశారు. జిల్లాలోని మారుమూలలో ఉన్న గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహిస్తామని, ప్రతిభ కనబరిస్తే వారిని గుర్తించి తగిన ప్రోత్సాహం కూడా అందజేస్తామన్నారు. ప్రతి ఏడాది జరిగే రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలలో పాల్గొనే క్రీడాకారులకు స్పోర్ట్స్ కిట్టు, క్రీడా దుస్తులను అందజేస్తున్నామన్నారు. స్పాన్సర్లు ముందుకు వస్తే క్రీడాకారులకు మరింత ప్రోత్సాహం లభిస్తుందని తెలిపారు. రాష్ట్ర జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించే విద్యార్థులకు క్రీడా కోట ఉంటుందని గుర్తు చేశారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ ఎం.విజేందర్ యాదవ్, జనరల్ సెక్రెటరీ పరుశరాముడు, వైస్ ప్రెసిడెంట్ బిక్షపతి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

21న ఉచిత కంటి చికిత్స శిబిరం

నవతెలంగాణ-కందనూలు

జిల్లా అంధత్వ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిలో ఈనెల 21న ఉదయం 9గంటలకు ఉచిత కంటి చికిత్స శిబిరం నిర్వహిస్తున్నట్లు రిటైర్డ్ ఆప్తాలమిక్ ఆఫీసర్ బి.శివారెడ్డి తెలిపారు. ఈ శిబిరంలో రోగులకు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి, క్యాటరాక్ట్ పొరగల వారినీ ప్రత్యేక అంబులెన్స్ ద్వారా లయన్ రాంరెడ్డి కంటి ఆస్పత్రి, ఎనుగొండ, మహబూబ్‌నగర్‌కి పంపించి ఉచితంగా ఆపరేషన్లు నిర్వహించనునట్లు తెలిపారు. రోగులకు జిల్లా ఆస్పత్రిలో ఉచితంగా రక్త పరీక్షలు, సాధారణ పరీక్షలు, కరోణ పరీక్షలు ప్రతిరోజు నిర్వహిస్తారని తెలిపారు. శిబిరానికి వచ్చే ముందు ఆధార్ కార్డు, ఓటర్ కార్డ్ లేదా రేషన్ కార్డ్ జిరాక్స్ కాపీని వెంట తెచ్చుకోవాలని సూచించారు. రోగులకు పై పరీక్షలు అన్ని కూడా ఒకరోజు ముందే చేయించుకుని, కంటి ఆపరేషన్‌కు అర్హులైతేనే పంపబడును. మరిన్ని వివరాలకు 9440454284, 8106333324 నెంబర్‌లలో సంప్రదించాలని కోరారు.

పేదలందరికీ ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా నాయకులు ఈశ్వర్



నవతెలంగాణ-పెంట్లవెల్లి

పేదలందరికీ ఇళ్ల స్థలాలు సాగుభూములను పంపిణీ చేయాలని సీపీఐ(ఎం) జిల్లా నాయకులు ఈశ్వర్ డిమాండ్ చేశారు. శనివారం సీపీఐ(ఎం) మండల కమిటీ సమావేశం మండల నాయకులు హనుమంత అధ్యక్షతన మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెంట్లవెల్లి మండలంలోని జటప్రోల్, గోపులాపూర్, ఏంగంపల్లి తండా, సింగవరం, పెంట్లవెల్లి, కొండూరు గ్రామాలలో ఉన్న ఇళ్ల స్థలాలను సాగు భూములను పేదలకు పంచాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన పేరుతో ఇంటింటి సర్వే నిర్వహించి, పేదలను గుర్తించిందన్నారు. గ్రామంలో ఇళ్ల స్థలాలు లేక సాగుభూములు లేక ఎంతో మంద దుర్భాగ్రమైన జీవితాన్ని అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు పేదలందరికీ ఇళ్ల స్థలాలు, సాగు భూములు పంచుతామని వాగ్దానం చేసి నేటికీ వాటి పంపకం చేయకుండా కాలయాపన చేస్తుందని మండిపడ్డారు. సమస్యను వెంటనే పరిష్కరించకుంటే పేదలందరినీ సమీకరించి పెద్ద ఎత్తున భూ పోరాటాలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో మండల నాయకులు శ్రీనివాసు, ఎల్ల గౌడ్, తిమ్మస్వామి పాల్గొన్నారు.

సీఎం ముఖ్య అనుచరుడి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-కల్వకుర్తి టౌన్

కల్వకుర్తి మున్సిపాలిటీకి చెందిన కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం నాయకులు, సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అనుచరులు సంతోష్ యాదవ్ జన్మదిన వేడుకలను పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం స్థానిక నాయకులు ఘనంగా జరుపుకున్నారు. మాజీ సర్పంచ్‌లు ఆనంద్ కుమార్, సుదర్శన్ రెడ్డి, పార్టీ నాయకులు సంజీవ్ యాదవ్, మిరియాల శ్రీనివాస్ రెడ్డి, ముఖ్య నాయకులు కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ హరిదాసు, మాజీ ఎంపీటీసీ బొమ్మ ఆంజనేయులు, మాజీ సర్పంచ్ రాకేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

'కస్తూర్బా హాస్టల్స్ ఆకస్మిక తనిఖీలు చేయాలి'

నవతెలంగాణ-నాగర్‌కర్నూల్ రూరల్

జిల్లాలోని పెంట్లవెల్లి కస్తూర్బా గాంధీ హాస్టల్, వెల్దండలోని మోడల్ స్కూల్ లోను ఇలా రాష్ట్రంలో ఈమధ్య వరుసగా జరుగుతున్న ఫుడ్ పాయిజన్ సమస్యలను అరికట్టాలని బహుజన విద్యార్థి సమాఖ్య (బీఎస్ఎఫ్) రాష్ట్ర కార్యదర్శి కే.రామకృష్ణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శనివారం ఈ విషయంపై బీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా విద్యాధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ కస్తూర్బా గాంధీ హాస్టల్‌లోఉన్న విద్యార్థినులకు పెంట్లవెల్లి, వెల్దండ విద్యార్థులకు ఫుడ్ పాయిజన్‌తో అనారోగ్యాల పాలు కావడం బాధాకరమన్నారు. ఇలా ఒకటి మరువక ముందే మరొక చోట రాష్ట్రవ్యాప్తంగా ఫుడ్ పాయిజన్స్ జరగడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. హాస్టల్స్‌ను పర్యవేక్షించే సంబంధిత అధికారులు విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆకస్మిక తనిఖీలుచేయాలన్నారు. హాస్టల్స్‌ను, విద్యార్థులను సరిగా చూడలేని ఎస్ఓలను విధుల నుండి రిమూవ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు బండి పృథ్వీరాజ్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జోగులాంబ - గద్వాల
ఆదివారం | ఆగస్టు 18, 2024 | www.navatelangana.com

ఆర్ఆర్ సెంటర్ల పనులను వెంటనే ప్రారంభించాలి



నవతెలంగాణ - గట్టు

మండల పరిధిలోని చిన్నంపల్లి ఆర్ఆర్ సెంటర్ మందిరైన వాటిని వెంటనే ప్రారంభించాలని మాజీ ఎంపీపీ విజయకుమార్ మంత్రి జూపల్లి కృష్ణారావు,ప్రభుత్వ సలహాదారులు ఆదిత్యనాథ్ వారికి వినతి పత్రం అందజేశారు పాఠశాల ,అంగన్వాడీ భవనాలు పిల్లర్ల వరకే పరిమితే బాటని త్వరగా పూర్తిచేయాలని తెలిపారు. అంతేకాకుండా లింకు రోడ్లు ఆర్ఆర్ సెంటర్ నుంచి కట్ట వరకు మంజూరైన 2018లో పని ప్రారంభించి పర్మిషన్ వేసి మధ్యలో వదిలేశారన్నారు. అట్టి రోడ్డును పూర్తి చేయాలని తెలిపారు. ముప్పు గ్రామంలో దేవాలయం నిధులు ఇంతవరకు డిపాజిట్ చేయలేదన్నారు. ఆర్ఆర్ సెంటర్ నుండి మంజూరైన బీటీ రోడ్డు పని ఆర్ఆర్ సెంటర్ నుండి భూమి పురం గ్రామం వరకు మరియు సీసీ రోడ్డు ఆర్ఆర్ సెంటర్ నుండి రిజర్వాయర్ కాన్సెంటింగ్ రోడ్ వరకు మంజరై ఉన్నవి కానీ ఇంటి ఇంతవరకు కూడా టెండర్ పిలవలేదన్నారు. టెండర్లు పిలిచి పనులు ప్రారంభించాలని ఆయన కొరారు. ఆర్ఆర్ సెంటర్ 350 మంది నిరాశలకు ఇందిరమ్మ ఇల్లు పథకం కింద ఇల్లు మంజూరు చేయాలని ఆయన తెలిపారు. అదేవిధంగా పెండింగ్ ఉన్న పట్టా సర్టిఫికెట్లను వెంటనే పంపిణీ చేయాలని మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రభుత్వ సలహాదారు ఆదిత్యనాథ్ వారికి మాజీ ఎంపీపీ విజయ కుమార్ ఉన్నత పత్రం అందజేశారు. కార్యక్రమంలోని చిన్నోనిపల్లి గ్రామస్తులు పాల్గొన్నారు

పీసీసీ పదవి సంపత్ కుమార్ కు ఇవ్వాలి



నవ తెలంగాణ- అలంపూర్

అలంపూర్ మాజీ శాసనసభ్యులు కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ కు పీసీసీ పదవి ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు దేవర పోగు నరసింహ డిమాండ్ చేశారు.అలంపూర్ పట్టణ కేంద్రంలోని టూరిజం హరిత హోటల్ నందు దేవర పోగునరసింహ ఆధ్వర్యంలో శనివారం ప్రకటన విడుదల చేశారు.ఈ సందర్భంగా దేవర పోగు నరసింహ మాట్లాడుతూ అలంపూరు మాజీ శాసన సభ్యుడైన కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్‌కి ఎస్సీ సామాజిక వర్గం నుండి పీసీసీ పదవి ఇవ్వాలన్నారు. ఆయన కాంగ్రెస్ పార్టీలో గత 30 సంవత్సరాలుగా కొనసాగుతూ తనదైన శైలిలో పార్టీకి సేవలు అందించారని తెలిపారు. ఈ పదవి కోసమే వేరే పదవులు ఆశించ లేదని అన్నారు. నాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థిత్వం కోసం ప్రయత్నించిన సమయంలోనే తనకు టికెట్ ఇవ్వకపోతే పిసిసి ఇవ్వాలని సంపత్ కోరినట్లు చర్చ జరిగిందన్నారు.ప్రస్తుతం మహారాష్ట్రానికి ఇంచార్జిగా వ్యవహరిస్తున్నారని గుర్తుచేశారు.బడుగు బలహీన వర్గాల దళిత నాయకుడిగా సంపత్ కుమార్‌ను దృష్టిలో ఉంచుకుని అధిష్టానం పీసీసీ పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ బుచ్చన్న , ఎల్లన్న, డి రామకృష్ణ, పి జాను, రాముడు తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రత అవగాహన



నవతెలంగాణ - గట్టు

మండలం ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని, డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ లాంటి రోగాలు రాకుండా చూసుకోవాలని తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు ప్రజలకు పాట రూపంలో అవగాహన కల్పించారు. జిల్లా కలెక్టర్ బి ఎం సంతోష్ ఆదేశాలతో డీపీఆర్ఓ రఫీ యుద్దిన్ ఆధ్వర్యంలో, జోగులాంబ గద్వాల జిల్లా, గట్టు మండల పరిధిలోని చిన్నోని పల్లి గ్రామంలో శనివారం తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ప్రజలకు స్వచ్ఛదనం పచ్చదనం,బాల్య వివాహాల నిర్మూలన, మూఢనమ్మకాల నిర్మూలన, అక్షరాస్యత, పరిశుభ్రత తదితర అంశాలపై గేయరూపంలో వాలు ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రసాద్, కేశవులు, రాహుల్, హజ్రత్, స్వామి, భూపతి, రమాదేవి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు

బస్టాండ్ లో తాగునీటి కొరత

• ప్రయాణికుల ఆవేదన



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ లో తాగునీరు లేదు. అలంకారప్రాయంగా ఫిల్టర్ నీరు, అత్యధిక ఆదాయ వనురులు సమకూరుతున్న, ప్రజలకు సౌకర్యాలు మాత్రం..అందడం లేదు. బస్టాండ్ లో సీసీ రోడ్డు లేదు. తూతూ మంత్రంగా అప్పటికప్పుడు పనులు చేయడం విడిచిపెట్టారు. శాశ్వత పనులు ఇంతవరకు ఏమీ జరగలేదు.ఇక్కడి నుంచి రాయచూరుకు తెలంగాణ బస్సులు లేవు. కర్ణాటక బస్సులే దిక్కు. తాగే నీరు లేక సౌకర్యాలు లేక త్రాగునీటిని బస్టాండ్ బయట కొనుక్కుని తాగాల్సిన పరిస్థితి. దీని గురించి ఆర్టీసీ అధికారులు కానీ డిఎంగాని ఈ విషయాలు తెలిసిన తెలియనట్టు మిన్న కుండి పోతున్నారు.ఆదాయం వస్తుంది కదా, ఇబ్బంది వారు పడతారు మనకేంటి లే అన్నట్టు ఆర్టీసీ వారి తీరు, ఎన్నిసార్లు అధికారులతో విన్నవించుకున్న ఎటువంటి ఉపయోగం లేదని వాపోతున్నారు. కనీస సౌకర్యాలు కల్పించి కనీసం తాగునీరు మిగతా విషయాల పట్ల అధికారులు స్పందించి సమస్యలు పరిష్కరిస్తారని ప్రయాణికులు ఆశిస్తున్నారు.

ఎమ్మెల్యే కాన్వాయ్ ధ్వంసం

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల



రాష్ట్ర అబ్కారీ శాఖ మంత్రి జూపల్లి కృష్ణా రావు ప్రాజెక్టు సందర్శనలో భాగంగా గట్టు ఎత్తిపోతల పథకానికి మంత్రితో పాటు గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, మాజీ జెడ్పీ చైర్ పర్సన్ సరిత ,అధికారులు వివిధ వాహనాలలో తరలి వెళ్లారు. రాయపురం వద్ద ఎమ్మెల్యే వాహనాలలో ఒక కాన్వాయ్ సైడ్ ఇవ్వలేదని ప్రత్యర్థి వర్గం నాయకులు కారు అద్దాలు పగలగొట్టారు. ఉదయం నుంచే గద్వాలలో ఉద్రిక్తత వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయి.

కొనసాగుతున్న విద్యుత్ ఉత్పత్తి

నవ తెలంగాణ - ధరూరు



గద్వాల జిల్లాలోని శనివారం అధికారుల సమాచారం వరకు ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు ఆరు యూనిట్ లో విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతుందని పి జె పి అధికారులు తెలిపారు. ఎగువ ప్రాంతం నుండి 35 వేలక్యూసెక్కుల నీరు జూరాలకు వచ్చి చేరుతుంది ఈ సందర్భంగా జూరాలలో ఆరు యూనిట్ ద్వారా 31వేల514 క్యూసెక్కుల నీరును జల విద్యుత్ కేంద్రం ద్వారా శ్రీశైలం జలాశంలోనికి వదులు తున్నట్లు పీజేపీ అధికార తెలిపారు. ఈ సందర్భంగా జూరాల నీటిమట్టం 318. 516 నీటిమట్టం ఉన్నట్లు అధికారులు తెలిపారు. అదే తరుణంలో నెట్టెంపాడుకు 750 ,కోయిల సాగర్ కు 315, ఎడమ కాల్వకు 920, కుడికాలువకు 732, పానెల్ కాల్వకు 500, బీమా టు 750 ,తీసుకుందిరను కాల్వల ద్వారా వదులుతున్నాట్లు పెర్కొన్నారు. మొత్తం మీద జూరాల ప్రాజెక్టు నుండి దిగువ ప్రాంతాలకు 35 వేల 517 క్యూసెక్కుల నీరును దిగు ప్రాంతానికి వదులుతున్నట్లు పీజేపీ అధికారులు తెలిపారు.

నీటి కొరత లేకుండా చూస్తా : మంత్రి జూపల్లి

నవతెలంగాణ-ధరూర్ /గట్టు



నీటి కొరత లేకుండా చేస్తానని, నీటి సామర్థ్యాన్ని పెంచే విధంగా కృషి చేయడానికి సీఎం రేవంత్ రెడ్డి గారి తరపున ఇరిగేషన్ ప్రభుత్వ సలహాదారును ప్రాజెక్టులను పరిశీలించడానికి వాటిని త్వరగా పూర్తి చేయడానికి కృషి చేస్తానని మంత్రి జూపల్లి జూపల్లి కృష్ణారావు అన్నారు. గద్వాల నియోజకవర్గంలోని ప్రాజెక్టుల పరిశీలనలో భాగంగా ధరూర్ మండల పరిధిలోని ర్యాలంపాడు రిజర్వాయర్ ను గట్టు ఎత్తి పోతల పథకం, గూడెందొడ్డి రిజర్వాయర్ లను రాష్ట్ర మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు , గద్వాల ఎమ్మెల్యే బ్రండ్ల కృష్ణమోహన్ రెడ్డి సలహాదారులు ఆదిత్య నాథ్ మాజీ ఛైర్మన్ సరిత ప్రాజెక్టులను సందర్శించి పరిశీలించారు. ర్యాలంపాడు రిజర్వాయర్‌ను మంత్రి ఎమ్మెల్యే ప్రభుత్వ సలహాదారులు రిజర్వాయర్లు, ఆయకట్టును సక్షుణ్ణంగా పరిశీలించరు గద్వాల నియోజకవర్గం లోని రిజర్వాయర్లలో భూనిర్వాసితులు ఆలూరు, రేలంపాడు, నాగర్ దొడ్డి నెట్టెంపాడు, గార్లపాడు, చిన్నోనిపల్లి గ్రామాలలోని ప్రజల త్యాగ ఫలితంతో నే రిజర్వాయర్లను ఏర్పాటు చేయడం జరిగిందని వారికి రావాల్సిన భూ నిర్వాసిత ప్రజల సమస్యలను పరిశీలించాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ప్రభుత్వ సలహాదారునికి వినతిపత్రం అందజేశారు.మంత్రి మాట్లాడుతూ..గద్వాల నియోజకవర్గంలోని రైతాంగం పుష్కలమైన నీటిని అందించే విధంగా వారికి రెండు పంటలు కూడా ఎలాంటి నీటి కొరత లేకుండా చివరి ఆయ కట్టు వరకు నీరు అందించే విధంగా నేడు ర్యాలం పాడు రిజర్వాయర్ లో నాలుగు టీఎంసీల కెపాసిటీ కలిగి ఉన్న రిజర్వాయర్ ప్రస్తుతం 1.5 కెపాసిటీతో ఉన్నది దీనితో రైతులకు సరైన నీళ్ల లేక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు.దాదాపుగా 700 మీటర్ల వరకు లీకేజీల ప్రాబ్లమ్ ఉండ డంతో రైతులకు చుట్టుపక్క ఉన్న ప్రాంతాలకు ఎప్పుడైనా ప్రమాదం జరగవచ్చునని తెలిపారు. వాటిని త్వరగా పరిష్కరించి నీటి సామర్థ్యాన్ని పెంచే విధంగా కృషి చేయడానికి సీఎం రేవంత్ రెడ్డి గారి తరపున ఇరిగేషన్ ప్రభుత్వ సలహాదారును ప్రాజెక్టులను పరిశీలించడానికి వాటిని త్వరగా పూర్తి చేయడానికి కృషి చేయడం జరుగుతుందని తెలిపారు.అదేవిధంగా ఎమ్మెల్యే నాలుగు టీఎంసీలతొ ఉన్న ఈ ప్రాజెక్టును 10 టీఎంసీలుగా ఏర్పాటు చేసి నీటి సామర్థ్యాన్ని పెంచాలని కోరారు. గట్టు ఎత్తిపోతల పథకం ప్రాజెక్టు నిర్మాణం కొనసాగుతుంది ప్రస్తుతం రెండు టీఎంసీలు మాత్రమే కెపాసిటీ ఉన్నది. దీని నీటి సామర్థ్యాన్ని పెంచాలి 20 టీఎంసీల వరకు నీటి సామర్థ్యాలు పెంచే విధంగా ప్రభుత్వం కృషి చేయాలని ఎమ్మెల్యే కోరారు. ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు నీటి నిల్వ కోసం రైతులకు రెండు పంటలకు నీళ్లు అందించడానికి ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు ద్వారా రిజర్వాయర్లకు, కాల్వలకు నీటిని అందచేయడం జరుగుతుందన్నారు. కర్ణాటక రాష్ట్రంలోని ఆల్మట్టి నారాయణపూర్ వంటి డ్యాంలలోని నీటిని విడుదల చేయడం వల్ల ఒక టీఎంసీ రెండు టీఎంసీలను వారికి విజ్ఞప్తి చేసి నీటిని విడుదల చేసుకోవడం జరుగుతుంది. దీనివల్ల తాగునీరు లభిస్తుందన్నారు. ఇలాంటి పరిస్థితి భవిష్యత్తులో ఉండరాదు అంటే మన ను ర్యాలంపాడు గట్టి పోతల పథకం గుడ్డెం దొడ్డి రిజర్వాయర్లను నీటి సామర్థ్యాన్ని పెంచుకోవడం వల్ల దాదాపుగా లక్ష 50 వేల ఎకరాలకు రెండు పంటలకు రైతులకు చివరి ఆయకట్టు వరకు నీటిని అందించడం దానికి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. త్వరలోనే ముఖ్య మంత్రి దృష్టికి తీసుకెళ్లి రిజర్వాయర్లలో లీకేజీ ప్రాబ్లంలు లేకుండా పూర్తి సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తూ ఈ ప్రాంతంలోని రైతాంగానికి నీటి నిలువ సామర్థ్యాన్ని పెంచే విధంగా కృషి చేస్తామని తెలిపారు. ప్రభుత్వ సలహాదారులు మాట్లాడుతూ గద్వాల నియోజకవర్గ రైతాంగ అభివృద్ధి కొరకు సీఎం ప్రత్యేక దృష్టిని వహించారు. ఎమ్మెల్యే కోరినట్లే ఈ ప్రాంత రైతాంగ కొరకు రిజర్వాయర్లు లీకేజీ ప్రాబ్లంను వెంటనే పరిష్కరించి రిజర్వాయర్లు నీటి సామర్థ్యాన్ని పెంచే విధంగా ఇరిగేషన్ ఇంజనీరులతో పర్యవేక్షించి ఏ విధంగా అయితే నీటి సామర్థ్యాన్ని పెంచే విధంగా అవకాశం ఉంటుందో ఆ వెంటనే త్వరగా పూర్తిచేసి రైతాంగానికి రెండు పంటలకు సాగునీరు అందించే విధంగా కృషి చేస్తామని తెలిపారు. అదేవిధంగా గతంలో ర్యాలంపాడు, గుడ్డెం దొడ్డి, గట్టు ఎత్తిపోతల పథకం రిజర్వాయర్లను భూములను కోల్పోయిన వారిని, భూ నిర్వాసితులకు త్వరలోనే న్యాయం చేసే విధంగా వారి త్యాగాన్ని ప్రభుత్వం వారికి ఆదుకొని అండగా ఉండే విధంగా కృషి చేస్తామని, ముఖ్యమంత్రికి దృష్టికి తీసుకువెళ్లి మీ సమస్యలను త్వరగా పరిష్కరించే విధంగా కృషి చేస్తామని పేర్కొన్నారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ..గద్వాల నియోజకవర్గ రైతాంగం కోసం రెండు పంట లకు చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించే కొరకు ముందుగా ర్యాలంపాడు రిజర్వాయర్లలోని లీకేజీ సమస్యలను పరిష్కరించి ర్యాలంపాడు పై రిజర్వాయర్ నీటి సామర్థ్యం నాలుగు టీఎంసీల నుండి పది టీఎంసీల కెపాసిటీ పెంచే విధంగా కృషి చేయాలని ప్రభుత్వం సీఎం దృష్టికి తీసుకు వెళ్లడంతో నేడు మంత్రి ప్రభుత్వ సలహాదారులు ఈ ప్రాంతంలో రిజర్వాయర్లను పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. గట్టు ఎత్తిపోతల పథకంను కూడా నీటి సామర్థ్యాన్ని పెంచడం వల్ల ఎడారిగా ఉన్న గట్టు మండలంలోని గట్టు, కేటీ దొడ్డి ప్రాంత రైతాంగానికి నీటి సమస్య లేకుండా చివరి ఆయకట్టు వరకు సాగునీరు అంది ంచడం కొరకు రెండు టీఎంసీల నుంచి 20 టీఎంసీల కెపాసిటీ ని పెంచే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్య కర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వైద్యురాలి పై ఆత్యాచారం చేసిన నిందితులను శిక్షించాలి

• ఐద్వా ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో నిరసన

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల



వైద్యురాలి పై సామూహిక ఆత్యాచారం చేసి హత్య చేసిన నిందితులను సమగ్ర విచారణ జరిపి దోషులకు కఠినంగా శిక్షించాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా కార్యదర్శి నర్మద అన్నారు.శనివారం జోగు లాంబ గద్వాల జిల్లా కేంద్రంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళాసంఘం (ఐద్వా) ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. కలకత్తాలో జూనియర్ డాక్టర్ పై సామూహిక అత్యాచారం చేసి హత్య చేయటాన్ని ఖండించాలన్నారు.దేశానికి స్వాతం త్ర్యం వచ్చి 78 ఏళ్లు గడుస్తున్నా దేశంలో మహి ళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు.ఆఖరికి ప్రజల ప్రాణాలను కాపాడే డాక్టర్లకు ఆసుపత్రిలో రక్షణ లేకుండా పోతోం దన్నారు. విధుల్లో ఉన్న డాక్టర్ల లే అత్యాచారానికి గురవు తుంటే దేశంలో పరిస్థితులు ఎలా ఉన్నాయో అర్థమౌ తుందన్నారు. ఇదేనా స్వాతంత్ర్యం అని ప్రశ్నిం చారు. కార్యక్రమంలో సోమేశ్వరి, రేణుక,బీసమ్మ,లక్ష్మి, నరసమ్మ తులసి, కృష్ణవేణి, కళావతి, సౌమ్య తదితరులు పాల్గొన్నారు.

జోగులాంబ గద్వాల : కోల్‌కతాలో ఐదు రోజుల క్రితం వైద్యారాలిపై అత్యాచారం,హత్య ఘటనలో నింది తులను కఠినంగా శిక్షించాలని మాజీ జడ్పీటీసీ బాసు శ్యామల, హనుమంతు నాయుడు ఆధ్వర్యంలో గద్వాల జిల్లా కేంద్రంలో పాత బస్టాండ్ లో



కాలేజ్ విద్యార్థులతో ఆందోళన చేశారు...పీజీ విద్యార్థిని మౌనిత దెబ్నత్‌కు కుటుంబానికి న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గీత,సునీత,పావని, శ్రీలేఖ,అర్చన మాజు, రహమాద్,విష్ణు,గంగాధర్,రేహాన్, జిలానీ,రామ్ చరణ్, గోపి,కామేష్, పార్టీ నాయకులు పాల్గొన్నారు

జోగులాంబ గద్వాల : దేశంలో చిన్నారులు విద్యార్థినిలు మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని భారత విద్యార్థి ఫెడరేషన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి డి కిరణ్ డిమాండ్ చేశారు. శనివారం పట్టణం లోని వివిధ విద్యా సంస్థల్లో రక్షాబంధన్ వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం యూనివర్సిటీలలో సైతం ర్యాగింగ్ భూతాన్ని అరికట్ట లేకపోతున్నారని విమర్శించారు. విద్యార్థి నీలు మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టడంలో కేంద్ర ప్రభుత్వం దారుణంగా విఫలం అయిందని విమర్శించారు. కలకత్తా వైద్య విద్యార్థినిపై జరిగిన హింస కాండను విద్యార్థి లోకం ముక్తకంఠంతో వ్యతిరేకించాలని కోరారు. జరిగిన ఘటనపై పూర్తిస్థాయిలో సిబిఐతో సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు వైద్య విద్యార్థినికి అండగా ఎస్ఎఫ్ఐ ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు శివపవన్ పాల్గొన్నారు.

శ్రీ సాయి స్కూల్ లో రక్ష బంధన్

నవతెలంగాణ- నారాయణపేట

జిల్లా కేంద్రంలోని శ్రీ సాయి స్కూల్ లో విద్యార్థులు రక్ష బంధన్‌ను శనివారం ఘనంగా నిర్వహించారు. రాఖీలు కట్టి రక్ష ప్రతిజ్ఞ చేశారు. విద్యార్థులు ఒకరికొకరు నేను నీకు రక్ష, నాకు నీవు రక్ష, మనమందరం దేశానికి రక్ష అని ఒకరికి ఒకరు చెప్పుకున్నారు.కార్యక్రమంలో ప్రిన్సి పాల్ బాలప్ప, ఉపాధ్యాయ బృందం అమీనా, హెచ్. నర్సింహా, సునీల్ రెడ్డి, సురేందర్ గౌడ్, రాధ కిషన్, శివ అమర్, జేమ్స్, ఆంటోని, శివ, మంజుష, ఉమ పాల్గొన్నారు.

నేడు దయాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-నర్వ

నేడు నర్వ మండల కేంద్రంలో మక్తల్ మాజీ ఎమ్మెల్యే కొత్తకోట దయాకర్ రెడ్డి 72వ జయంతి సందర్భంగా ఆయన జన్మదిన వేడుకలను అభిమానుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని నర్వ కృష్ణయ్య,శ్రీనివాస రావు,వెంకట్ రాంరెడ్డి తెలిపారు.ఆదివారం నర్వ మండల కేంద్రంలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద జయంతి వేడుకలను ఉదయం 9 గంటలకు నిర్వహించడం జరుగుతుందికాబట్టి దయాకర్ రెడ్డి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు.

పంచాయతీ కార్యదర్శికి ఘన సన్మానం

నవతెలంగాణ-తెలకపల్లి

మండల పరిధిలోని లక్నారం గ్రామానికి చెందిన పంచాయతీ కార్యదర్శి గుల్ మహమ్మద్ బదిలీపై వెళుండడంతో శనివారం సాయంత్రం గ్రామ మాజీ సర్పంచ్ సాయి పల్లవి వార్డు సభ్యులు ప్రజలు గ్రామంలో ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటుచేసి పంచాయతీ కార్యదర్శిని ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సాయి పల్లవి, వార్డు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

బ్యాంక్ సేవలు సౌకర్యాల గురించి అవగాహన

నవ తెలంగాణ - ఊట్కూ ర్

ఏపీజీవీబీ బ్యాంక్ అందించే వివిధ రకాల సేవలు సౌకర్యాల గురించి ఏపీజీవీబీ బ్యాంక్ రిజినల్ మేనేజర్ రవి కిషోర్ రెడ్డి ఎఫ్ఐసి నోడల్ ఆఫీసర్ మహేశ్వర్ రెడ్డి ఎస్ బి ఐ జనరల్ బిడిఎం గోపారాజు అవగాహన కల్పించారు. శనివారం మండల పరిధిలోని పెద్ద పొర్ల గ్రామంలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సును ఉద్దేశించి ఏపీజీవీబీ రీజనల్ మేనేజర్ రవి కిషోర్ రెడ్డి మాట్లాడుతూ బ్యాంకు అందించే వివిధ రకాల సేవలు సౌకర్యాల గురించి ప్రజలకు వివరించారు. మొబైల్ బ్యాంకింగ్ ఇంటర్నెట్ బ్యాంకింగ్ తదితర గురించి అవగాహన కల్పించారు. సామాజిక భద్రత పథకాలు ఆయన ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన సురక్ష బీమా యోజన అటల్ పెన్షన్ యోజన లో అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం పరుచుకోవాలని సూచించారు. ఎస్ బిఐజనరల్ ఇన్సూరెన్స్ సంవత్సరానికి 1000 చేసుకుంటే 20 లక్షల బీమా సౌకర్యం ఉంటుందన్నారు. మోసపూరిత ఫోన్ కాల్స్ వస్తే నమ్మకూడదని అవగాహన కల్పించారు .బ్యాంక్ రుణాలు సకాలంలో చెల్లించుకోవాలని ఖాతాదారులకు సూచించారు పొదుపులు ఆర్డీలు డిపాజిట్లు చేసుకోవాలన్నారు.



20 లక్షల చెక్కు అందజేత

మండల పరిధిలోని పెద్దపొర్ల గ్రామానికి చెందిన చంద్ర మోళి నర్సింలు చిన్న పొర్ల గ్రామంలోని ఏపీజీవీబీ బ్యాంకులో సంవత్సరానికి 1000 బీమా చెల్లించారు. సి. నర్సింలు ప్రమాదవశత్తు మరణించడంతో నామిని అయిన ఆయన భార్య చంద్రమౌళి పద్మమ్మకు 20 లక్షల చెక్కును ఏపీజీవీబీ రీజినల్ మేనేజర్ రవి కిషోర్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ దుర్గాప్రసాద్ ఫీల్డ్ అసిస్టెంట్ కార్తీక్ గోపి ఎఫ్ఎల్ సి కౌన్సిలర్ బి .సురేష్ రెడ్డి బ్యాంకు మిత్ర అనిత. సుజాత వి.బి.కే రాములు మాజీ ఎంపీటీసీ శివ మాజీ సర్పంచ్ రవి బ్యాంక్ సిబ్బంది సబన్న ఖాతాదారులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు



నూతన గృహప్రవేశహానికి హాజరైన

నవతెలంగాణ - గట్టు

జోగులాంబ గద్వాల జిల్లా బిఆర్ఎస్ నాయకులు బాసు హనుమంతు నాయుడు గట్టు కేటి దొడ్డి మండలం సిద్దోని పల్లి తండాలో మాజీ సర్పంచ్ ఆంజనేయులు, పల్లయ్య నూతన గృహప్రవేశానికి హాజరై,వారికి శుభాకాంక్షలు తెలిపారు. జోగు లాంబ గద్వాల జిల్లా టిఆర్ఎస్ నాయకులు ఆయనతో పాటు ఎస్.రాము,రాజు నాయుడు,టీచర్ నరసింహులు, ఆంజనేయులు, వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

నెట్టెంపాడులో మోటార్ వైరు దొంగతనం

నవతెలంగాణ - ధరూరు



జోగులాంబ గద్వాల జిల్లాలోని ధరూరు మండల పరిధిలోని శనివారం తెల్లవారుజామున మధ్య రాత్రిలో జాంపల్లి గ్రామ సమీపంలో ఉన్న బావుల దగ్గర నెట్టెంపాడు కాలువ దగ్గర వర్షాకాలంలో పంటలు పండించే సమయంలో రైతులు నెట్టెంపాడు కాలువకు 20 నుండి 30 మోటార్ల దాకా కాల్వ నుండి పొలాలకు నీరును పారిస్తూ ఉంటారు.ఆ సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు శని వారం రాత్రి అడవి దగ్గర ఎవరి లేని సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు దొంగలు కరెంట్ వైర్లను స్టార్టర్ నుండి మోటర్ వరకు వైర్లను కట్ చేసుకుని దొంగతనం జరిగినట్లు రైతులు తెలిపారు. కనీసం 20కి పైగా వైర్లు కోసుకు పోయినట్టు రైతులు తెలిపారు ఇలాంటి సంఘటనని గత ఆరు నెల కిందట ఇక్కడే వైర్ల దొంగతనం జరిగింది ఈ సంఘటనను ఆరునెలల క్రితం పోలీసులకు ఫిర్యాదు చేసిన ఫలితం దక్కలేదు. అధికారులు కూడా చొరవ చూపలేదు రెండోసారి దొంగతనం జరిగిందన్నారు.ఇప్పటికైనా పోలీసులు చొరవ తీసుకొని అన్నిగా పెట్టాలని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు దాని విలువ 60 నుంచి 70 వేల దాకా కరెంటు వైర్ల ఖరీదు ఉంటుందని రైతులు చేప్పారు.

మంత్రి ని కలిసిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-నారాయణపట



రాష్ట్ర వైద్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ను పేట శాసన సభ్యురాలు డాక్టర్ చిట్టెం పర్నిక రెడ్డి శనివారం మర్యాదపూర్వకంగా రాష్ట్ర సచివాలయంలో కలిశారు. నారాయణపేట జిల్లా ఆసుపత్రి ప్రారంభోత్సవం, ఉంటుందన్నారు. మెడికల్ కళాశాల శంకుస్థాపన, నారాయణపేట మండలం బోయిన పల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ, నారాయణపేట పట్టణంలో అమృత్ పథకం ప్రారంభోత్సవం, మున్సిపల్ పార్క్ ప్రారంభోత్సవం, ధన్వాడ మండల తహసీల్దార్ కార్యాలయం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర వైద్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను రావాలని పేట ఎమ్మెల్యే డా.చిట్టెం పర్ణిక రెడ్డి. ఆహ్వానించారు.

మండల వ్యవసాయ అధికారిగా నాగార్జున రెడ్డి

నవ తెలంగాణ- అలంపూర్

నాగర్ కర్నూల్ జిల్లా లింగాల మండలం నుండి అలంపూర్ మండల వ్యవసాయ అధికారిగా బదిలీపై వచ్చిన నాగార్జున రెడ్డి వ్యవసాయ సంచాలకులు శక్రియా నాయక సమక్షంలో బాధితులు తీసుకున్నారు. బదిలీపై వచ్చిన వ్యవసాయ అధికారికి మండల వ్యవసాయ విస్తరణ అధికారులు పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. గతంలో అలంపూర్ మండల వ్యవసాయ అధికారిగా పనిచేసిన అనిత ఉండవల్లి మండల అధికారిగా బదిలీపై వెళ్లారు.

భూగోళ్ళాన్ని కాపాడుకుందాం..



నవతెలంగాణ - కోస్గి

వృక్షాభంధన్ పేరిట చెట్లకు రాఖీలు పచ్చదనం పెంచి భూగోళాన్ని కాపాడుకుంటామని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. మండలం పరిధిలోని మీర్జాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం వృక్షాభంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ జీవజాతి మనుగడలో ప్రధాన పాత్ర పోషించే చెట్లను తోబుట్టువులుగా భావించి సంరక్షించుకోవాలని సూచించారు. పాఠశాల విద్యాశాఖ, హరిత విప్లవ మండలి సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థి స్థాయి నుండి పిల్లల్లో పర్యావరణ స్పృహ పెంపొందించే కార్యక్రమాలు జరుపుకోవడం ఎంతో గొప్పదని కొనియాడారు. జీవులకు అవసరమైన గాలీ, నీరు, ఆహారం చెట్లనుండే లభిస్తుందని గుర్తు చేశారు. ప్రకృతి సమతుల్యత కాపాడడంలో, భూతాపాన్ని తగ్గించడంతో పాటు భూగర్భ జలాలు పెంచడంలో చెట్లు ప్రధాన పాత్ర వహిస్తాయన్నారు. అనంతరం పాఠశాల ఆవరణలో నాటిన మొక్కలకు పూజలు నిర్వహించి సాంప్రదాయ రీతిలో రాఖీలు కట్టి హారతులు ఇచ్చారు. తమ ప్రాణప్రథంగా భావించి రక్షించుకుంటామని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో యంగ్ ఎర్త్ లీడర్స్ సమన్వయకర్త వార్ల మల్లేశం, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులను తప్పకుండా పాఠశాలలకు పంపాలి



నవ తెలంగాణ - క్రిష్టా

విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చేలా తల్లిదండ్రులు కృషి చేయలని ముడుమల్ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.శేఖర్ అన్నారు. శనివారం మండల పరిధిలోని ముడుమాల్ ప్రాథమికోన్నత పాఠశాలలో నిర్వహించిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులకు ఇంటి వద్ద ఎలాంటి పనులు చెప్పకుండా వారు చదువుపై దృష్టి పెట్టేలా చూడాలన్నారు. పిల్లలకు కుటుంబమే మొదటి బడి.. తల్లిదండ్రులే తొలి గురువులు.. వారి పాత్రే పిల్లల అభ్యాసానికి కీలకం. అందుకే తల్లిదండ్రులు అన్ని విద్యా కార్యకలాపాల్లో పాల్గొనాలి. ఇంటి వద్ద తల్లిదండ్రులు ప్రశాంతమైన వాతావరణంతో పాటు ఆరోగ్యకరమైన పౌష్టికాహారం ఇవ్వాలన్నారు. విద్యార్థులు చదువుకునేటప్పుడు విరామం తీసుకునేలా ప్రోత్సహించాలన్నారు. పాఠశాలల్లో నిర్వహించే పేరేంట్స్, టీచర్స్ మీటింగ్‌లు విద్యార్థుల విద్యా ప్రగతికి వారధిగ మారాలన్నారు. అనంతరం విద్యార్థుల స్థాయి ప్రగతిపై చర్చించారు. పాఠశాల నిర్వహణపై సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విద్య వాలంటీర్లను నియమించాలి : పీడీఎస్‌యూ



నవతెలంగాణ - నారాయణపేట

నారాయణపేట మండల పరిధిలోని అప్పిరెడ్డిపల్లి గ్రామ పాఠశాలలో విద్య వాలంటీర్లను నియమించాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు సాయి కుమార్ పాఠశాల మాజీ చైర్మన్ ప్రశాంత్ అన్నారు. నారాయణపేట మండలం అప్పిరెడ్డిపల్లి గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో 1వ తరగతి నుండి 8వ తరగతి వరకు కొనసాగుతున్న ఆ పాఠశాలలో మొత్తం విద్యార్థుల సంఖ్య 166 మంది విద్యార్థులు చదువుతున్నారు. ఆ పాఠశాలలో ఉపాధ్యాయులు 8 మంది ఉన్నారు. అందులో ఒకరు మెడికల్ లీవ్‌లో, మిగతా ముగ్గురు ఉపాధ్యాయులు బదిలీలలో వెళ్లిపోయారు. 8 క్లాసులున్నా పాఠశాలలో 166 మంది విద్యార్థులకు నలుగురు ఉపాధ్యాయులు విద్యార్థులకు తరగతులు బోధించడం అసాధ్యమైన విషయం. విద్యార్థులకు సక్రమంగా విద్యను బోధించాలంటే విద్యార్థులకు న్యాయం చేయాలంటే వెంటనే జిల్లా విద్యాధికారులు స్పందించి ఆ అప్పిరెడ్డిపల్లి గ్రామంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తక్షణమే విద్య వాలంటీర్లనైనా నియమించాలని డిమాండ్ చేశారు. అనంతరం తదితర డిమాండ్లతో జిల్లా కేంద్రంలో డీఈఓ అబ్దుల్ గనికి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో పీవైఎల్ జిల్లా అధ్యక్షుడు సలీం, కృష్ణ, వివేక్, అవుసులా హన్మంతు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జివేశ్వర్ మహారాజ్ జయంతి ఉత్సవాలు

నవతెలంగాణ - నారాయణపేట



జిల్లా కేంద్రంలోని సుభాష్ రోడ్‌లో గల శ్రీశ్రీశ్రీ సద్గురు అవధూత నరసింహ స్వామి మఠంలో శనివారం ఉదయం జివేశ్వర్‌స్వామి జయంతి ఉత్సవాలను స్వకుల సాలి ఆధ్వర్యంలో స్వామి స్వస్తివాచనం, అభిషేకం, పుష్పార్చన, నరసింహ మూల మంత్ర హవనం, భగవాన్ జివేశ్వర్ డోలారోహణ, యజ్ఞోపవితధారణ ప్రసాద వితరణ భక్తులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. సాయంత్రం భగవాన్ జివేశ్వర్, సద్గురు నరసింహస్వామి పల్లకి సేవా పురవీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో స్వకున సాలి సమాజ్ బంధువులు నరసింహ స్వామి భక్తులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు పంపిణీ



నవతెలంగాణ - ఊట్కూర్

మండల పరిధిలోని కొల్లూర్ గ్రామ ఎంపీయూపీఎస్ పాఠశాలలో తిరుపతి గౌడ్ తన కుమార్తె నిత్యశ్రీ పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు మధ్యాహ్న భోజనానికి ప్లేట్లు, గ్లాసులు వితరణ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల బృందం తిరుపతి గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కుసుమ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్.కృష్ణ, మాజీ ఎంపీటీసీ సభ్యులు గోపాల్ రెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ జనార్ధనమ్మ, వాసు, గోవిందరాజులు, పాఠశాల ఉపాధ్యాయుల బృందం సుజిత కుమారి, తస్లీ గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన



నవతెలంగాణ - ఊట్కూ ర్

మండల కేంద్రమైన ఊట్కూర్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్టూడెంట్స్‌కి ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా చాంద్ సుల్తానా సామాజిక కార్యకర్త కే.నారాయణ మాట్లాడుతూ ఎస్‌బీఐ బ్యాంక్‌లో ఇన్స్యూరెన్స్ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బ్యాంక్ లావాదేవీలు ఏవిధంగా నిర్వహించాలని, అటల్ పెన్షన్, సుకన్య సమృద్ధి యోజన పథకం ఆడపిల్లలకు వరం లాంటిదని సూచించారు. బ్యాంకు సంభందించిన సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకు వస్తే వెంటనే పరిష్కారం చేయుటకు కృషిచేస్తామన్నారు. ప్రతి ఒక్కరూ బ్యాంకులో అకౌంట్ ఓపెన్ అదేవిధంగా సైబర్ నేరాల గురించి మాట్లాడుతూ ప్రతిఒక్క స్టూడెంట్ కాల్ ఫోన్ వినియోగం తగ్గించుకోవాలన్నారు. సైబర్ నేరాల సంఖ్య రోజు రోజుకు ఎక్కువయ్యింది. అందుకే ఎవరూ మోసపోగూడదని, బాల్య వివాహాలను ప్రతి ఒక్కరు నిర్మూలించాలని, ప్రతి స్టూడెంట్ మంచిగ చదువుకొని తల్లిదండ్రులకు అధ్యాపకులకు గ్రామానికి సమాజానికి మంచి పేరు తేవాలన్నారు. కార్యక్రమంలో ఎస్‌బీఐ ఆర్థిక అక్షరాస్యత కౌన్సిలర్ చాంద్ సుల్తానా, సామాజిక కార్యకర్త నారాయణ, గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ సత్య నారాయణ, కళాశాల అధ్యాపకుల బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

పోడు భూముల పంపిణీపై సమగ్ర వివరాలు అందించాలి

- అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ, గ్రామాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క
- వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్

నవతెలంగాణ - నారాయణపేట

పోడు వ్యవసాయం చేసే రైతుల ప్రయోజనాలు దెబ్బతినకుండా, వారి ఉపాధికి భంగం కలగకుండా అటవీ శాఖ మార్గదర్శకాలను అనుసరిస్తూ పోడు భూముల రక్షణ కు కృషి చేయాలని అటవీ, పర్యావరణ, గ్రామీణాభివృద్ధి శాఖాల మంత్రులు కొండా సురేఖ, ధనసరి సీతక్కలు అధికారులను శనివారం ఆదేశించారు. పోడు భూముల పంపిణీకి సంబంధించిన సమగ్ర వివరాలను అందించాలని రాష్ట్ర అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ జిల్లా కలెక్టర్లకు సూచించారు. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్కతో కలిసి మంత్రి కొండా సురేఖ ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఆయా జిల్లాలలో ఇప్పటి వరకు పోడు భూముల పట్టాల కోసం వచ్చిన క్లెయిములు ఎన్ని, వాటిలో ఎంతమందికి ఎన్ని ఎకరాల భూములకు పట్టాలు పంపిణీ చేశారు. ఇంకా ఎన్ని అర్జీలు పెండింగ్‌లో ఉన్నాయి? అందుకు గల కారణాలు ఏమిటి, పట్టాలు పొందిన వారికి భూమి హద్దులు చూపించారా? తదితర వివరాలను ఒక్కో జిల్లా వారీగా అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు రెండు విడతలుగా రాష్ట్రంలో పోడు భూముల పట్టాల పంపిణీ జరిగినప్పటికీ, ఇంకా పలుచోట్ల గిరిజనుల నుండి వినతులు వస్తున్నాయన్నారు. నిబంధనలకు అనుగుణంగా అర్హత కలిగిన కుటుంబాలకు న్యాయం చేయాల్సిన అవసరం ఉందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని పోడు భూముల, పట్టాల పంపిణీకి సంబంధించిన పూర్తి వివరాలను నిర్దీత గడువులోపు పంపించాలని సూచించారు. పోడు భూములపై ముఖ్యమంత్రితో చర్చించి తగు నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని వెల్లడించారు. పోడు భూములకు సంబంధించి భవిష్యత్తులో మళ్ళీ ఇబ్బందులు తలెత్తకుండా సమగ్ర చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. అయితే, ఎక్కడ కూడా అటవీ భూముల ఆక్రమణ, చెట్ల నరికివేత జరగకుండా పకడ్బందీగా వ్యవహరించా లన్నారు అడవుల నరికివేత వల్ల కలిగే నష్టాల గురించి అటవీ,సరిహద్దు ప్రాంతాల ప్రజలందరిలో అవగాహన పెంపొందించేందుకు విస్తృత స్థాయిలో కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. నారాయణపేట కలెక్టరేట్ సిక్తా పట్నాయక్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి మాట్లాడుతూ ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు పోడు భూముల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. నారాయణపేట జిల్లాలోని పోడు భూముల్లో సుదీర్ఘ కాలం పాటు సాగు చేస్తూ జీవనం సాగిస్తున్న వారిని గుర్తించి వారికి తగిన న్యాయం జరిగేలా క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజాప్రతినిధుల సహాయ సహకారాలు తీసుకొని చర్యలు తీసుకుంటామని మంత్రులు కొండా సురేఖ, ధనసరి సీతక్కలకు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆయా శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



మెగా జాబ్ మేళాకు విశేష స్పందన : ఎస్పీ యోగేష్ గౌతమ్



నవతెలంగాణ - నారాయణపేట / కోస్గి

మెగా జాబ్ మేళాకు 1,800 మంది హాజరైనట్లు ఎస్పీ గౌతమ్ తెలిపారు. 491 మందికి డైరెక్ట్ ఎంపిక నియమక పత్రాలు అందజేత, మిగితా వారికి సెకండ్ రౌండ్‌లో ఇంటర్వ్యూ చేసి తీసుకోవడం జరుగుతుంది. యువత ఉపాధి అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ యోగేష్ గౌతమ్ పిలుపునిచ్చారు. నారాయణపేట జిల్లా కోస్గి పట్టణ కేంద్రంలోని పంచాక్షరి ఫంక్షన్ హాలులో శనివారం ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళను కంపనీల హెచ్‌ఆర్‌లతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంబించారు. జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిరుద్యోగ నివారణ ఫౌండేషన్ సహకారంతో 50కి పైగా కంపెనీలతో మెరుగైన ఉద్యోగ అవకాశాలతో మెగా జాబ్ మేళ నిర్వహణకు కృషి చేసిన, నిరుద్యోగ నివారణ ఫౌండేషన్‌ను, పోలీస్ యంత్రాగాన్ని ఎస్పీ అభినందించారు. మెగా జాబ్ మేళాకు ముందుగా 1,290 మంది ఆన్‌లైన్‌లో పేర్లు నమోదు చేసుకోగ, ప్రత్యక్షంగా 395 మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. సుమారు 1,800 మంది యువత పెద్ద సంఖ్యలో మెగా జాబ్ మేళాకు వచ్చారు. 50కి పైగా వివిధ కంపెనీలకు చెందిన హెచ్‌ఆర్‌లు వచ్చి యువతకు సంబంధించి విద్యార్హతలను బట్టి ఇంటర్వ్యూలు నిర్వహించి 491 మందికి సెలెక్ట్ అయిన వారికీ తమ సంస్థల్లో పనిచేసేందుకు ఎస్పీ నియామక పత్రాలను అందించారు. మిగతావారికి సెకండ్ రౌండ్‌లో ఇంటర్వ్యూ ద్వారా సెలెక్ట్ చేసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మెగా జాబ్ మేళకు వచ్చిన యువత తమకు అందిన అవకాశాలను అందిబుచ్చుకొని తమకు అనుకూలంగా మార్చుకొని ఉద్యోగాల్లో రాణించాలని, కష్టపడి పనిచేయడం అనేది ఒక అలవాటుగా మార్చుకోవడంతో పాటు, ఏ ప్రాంతంలో అయిన పనిచేసేందుకు సిద్ధపడివుండాలన్నారు. జిల్లాలో యువతను సన్మార్గంలో నడిపించేందుకు వివిధ కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. వెయ్యి కిలో మీటర్ల ప్రయాణం కూడా మొదటి అడుగుతోనే ప్రారంభం అవుతుందని, అలాగే యువత ఖాళీగా వుండకుండా తన విద్యార్హతకు తగిన ఉద్యోగం కోసం ఎదురుచూడకుండా, వచ్చిన ఉద్యోగంలో ప్రతిభ కనబర్చడం ద్వారా యువత అనుకున్న లక్ష్యాలను సాధించడం సులభమవుతుందని, వచ్చిన అవకాశాలను అందిబుచ్చుకోని ముందుకు సాగిపోవాలని పిలుపునిచ్చారు. జాబ్ మేళాలో పాల్గొన్న యువతి, యువకులు అపాయింట్‌మెంట్ ఆర్డర్ తీసుకోవడంతో కాకుండా అంతకు రెట్టింపు ఉత్సాహంతో ఉద్యోగంలో జాయిన్ అయి కష్టపడి పని చేసి ఉద్యోగంలో నిలదొక్కుని ఇంకా ఉన్నతంగా ఎదగాలని తల్లిదండ్రులకు, ఊరుకి, జిల్లాకి, ఈ రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ఎన్.లింగయ్య, సీఐలు దస్రు నాయక్, రామ్‌లాల్, ఎస్సైలు బాల వెంకట రమణ, కుర్మయ్య, రమేష్, నవీద్, సునిత, పోలీసు సిబ్బంది, వివిధ కంపెనీల హెచ్‌ఆర్‌లు నిరుద్యోగ నివారణ ఫౌండేషన్ హెచ్‌ఆర్ చందర్, సీడీటీపీ రఘురామ రాజు, జీవన్ సిబ్బంది, యువతి, యువకులు, తదితరులు పాల్గొన్నారు.



స్పెషల్ సమ్మరీ రివిజన్‌పై సమీక్ష : కలెక్టర్

నవతెలంగాణ - నారాయణపేట

స్పెషల్ సమ్మరీ రివిజన్, ఆదాయ, కుల ధ్రువపత్రాల జారీ, ధరణి పెండింగ్ దరఖాస్తులు, సీఎం ప్రజావాణి, లోకల్ ప్రజావాణి అంశాలపై శనివారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అదనపు కలెక్టర్లు మయాంక్ మిత్తల్, అశోక్ కుమార్‌లతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల వారీగా బీఎల్వోలు ఇంటింటి సర్వే నిర్వహించి, ఏ ఇంట్లోనైనా ఎక్కువ ఓటర్లు ఉండి, పోలింగ్ కేంద్రాలు వేరువేరుగా ఉంటే సరి చేసి అందరి ఓట్లు ఒకే పోలింగ్ కేంద్రం పరిధిలోకి వచ్చేలా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎక్కడైనా ఒక్కరికే రెండు ఓట్లు ఉంటే, ఒక ఓటును తొలగించి మరో ఓటును సదరు ఓటరు ఏ పోలింగ్ కేంద్రంలో ఉండాలని కోరుకుంటే అదే పోలింగ్ కేంద్రంలో అతని ఓటును ఉంచాలన్నారు. ఈనెల 28 నుంచి ఇంటింటి సర్వే ప్రారంభమవుతుందని, అంతలోపు సర్వేకు బీఎల్ఓలను సంసిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పదో తరగతి విద్యార్థులకు ఇచ్చే కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాల జారీ చేసే విషయంలో ఎలాంటి తప్పులకు ఆస్కారం లేకుండా చూసుకోవాలని సూచించారు. పెండింగ్ ధరణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని చెప్పారు. వీటితో పాటు లోకల్ ప్రజావాణి, సీఎం రేవంత్ రెడ్డి (హైదరాబాద్) ప్రజావాణి ద్వారా దరఖాస్తులను వెంటనే క్లియర్ చేయాలని ఆదేశించారు. లోకల్ ప్రజావాణి ద్వారా వచ్చిన 174 దరఖాస్తులలో 84 పెండింగ్‌లో ఉన్నాయని, అలాగే సీఎం ప్రజావాణి నుంచి 170 దరఖాస్తులు రాగా 80 ప్రాసెస్‌లో ఉన్నాయని, మిగతా 90 పెండింగ్‌లో ఉన్నాయని, ఈ రెండు మూడు రోజులలో పెండింగ్ దరఖాస్తుల న్నీ క్లియర్ చేయాలని ఆదేశించారు. అంతకుముందు సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ మాట్లాడుతూ బీఎల్ఓలు ఇంటింటి సర్వేలో ఇంటి నెంబర్లు, పేర్లను సరి చూసుకోవాలన్నారు. ఇంకా ఎవరైనా ఓటు నమోదు చేసుకోకపోతే అక్టోబర్ వరకు నమోదు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. సమీక్షలో జిల్లాలోని అన్ని మండలాల తహసిల్దారులు, ఆర్డీవో కార్యాలయ ఏఓ పాల్గొన్నారు.



పనితీరు మెరుగు పర్చుకోకపోతే చర్యలు

- స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ మాయాంక్ మిత్తల్

నవతెలంగాణ - నారాయణపేట

పనితీరు మెరుగు పర్చుకోకపోతే శాఖ పరమైన చర్యలు తప్పవని స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ హెచ్చరించారు. శనివారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ కార్యక్రమాలపై డీపీఎం, ఏపీఎం సీసీలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ 2023-24 బ్యాంకు లింకేజీ లక్ష్యం ఎంత ? ఇప్పటి వరకు చేరుకున్నది ఎంత అని ప్రశ్నించారు. జిల్లాలోని నలుగురు డీపీఎంలు ప్రతి గ్రామ సమైక్య సంఘాన్ని పరిశీలించి ఆయా సంఘాలలో పొదుపు, అప్పుల వివరాలతో పాటు కార్యక్రమాల నివేదికను తయారు చేసి తనకు అందజేయాలని ఆదేశించారు. మక్తల్ మండలంలో మొత్తం ఎన్ని గ్రామసమైక్య సంఘాలు ఉన్నాయని, అందులో ఎంత మంది పనిచేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. మక్తల్, కోస్గి పరిధిలోని సీసీల పనితీరుపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. శాఖ పరంగా ముఖ్యంగా మద్దూర్, కోస్గి మండలాలలో చాలా తక్కువగా ఉండటంపై అసహనం వ్యక్తం చేశారు. అకౌంట్స్ నిర్వహణ సరిగ్గా ఉండేలా చూసుకోవాలన్నారు. నారాయణపేట, మక్తల్, కోస్గి మున్సిపాలిటీల పరిధిలో మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌లను వారం రోజుల్లో ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఓ మొగులప్ప, అడిషనల్ డీఆర్డీఓ అంజయ్య, డీపీఎం, సీసీ, ఏపీవోలు పాల్గొన్నారు.



రైతులందరికీ రుణమాఫీ చేయాలి

- భూమి లేని రైతులకు గుర్తింపు కార్డు ఇచ్చి రైతు భరోసా పథకం వర్తింప చేయాలి
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బాల నరసింహ



నవతెలంగాణ-మక్తల్

రైతులందరికీ రుణమాఫీ చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బాల నరసింహ డిమాడ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో నారాయణపేట జిల్లా భారత కమ్యూనిస్టు పార్టీ నిర్మాణ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఆయన పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన రెండు లక్షల రుణమాఫీ రైతులందరికీ రేషన్ కార్డు లేకున్నా ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ అమలు చేయాల్సిందేనన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాల వలన ధరణి సమస్య అనేది భూ సమస్యలకు నిలయంగా మారిందన్నారు. భూ రికార్డులు రెవెన్యూ తప్పిదాల వలన ఆధార్ కార్డు రేషన్ కార్డు, గత ప్రభుత్వం ఇవ్వలేక రేషన్ కార్డు కానీ ఆధార్ కార్డు లింకు చేసుకోలేదన్నారు. అందుకు ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఇబ్బంది పెట్టకుండా అందరికీ రెండు లక్షల రుణమాఫీ చేయాలన్నారు. అదేవిధంగా వెంటనే రుణాలు కూడా ఇప్పించే విధంగా ఆదేశాలను జారీ చేయాలన్నారు.బ్యాంకు అధికారులు రుణమాఫీ విషయంలో ఇబ్బందులకు కూడా గురి చేస్తున్నారన్నారు.

బ్యాంకు అధికా రులు పూర్తిగా రైతులకు సహకరించే విధంగా తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి స్పందించి రైతులందరికీ మొదటి విడత నుంచి మూడో విడత వరకు ఏ ఒక్కరికి కూడా రేషన్ కార్డు లేకున్నా పరిస్థితుల కారణంగా రెన్యువల్ చేసుకోలేక పోయిన రైతులందరికీ రైతు రుణమాఫీ చేసి రైతులను ఆదుకోవాలన్నారు. అట్లాగే రైతులకు రైతు భరోసా కూడా సెప్టెంబర్ నెలలోనే ఇచ్చే విధంగా చూడాలని, అదే విధంగా భూమిలేని రైతులకు గుర్తింపు కార్డులు ఇచ్చి రైతు భరోసా, రైతు బీమా వంటి పథకాలను కూడా వర్తింపచేయాలని తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్నికి విజ్ఞప్తి చేశారు. రైతులకు గిట్టుబాటు ధర కూడా కల్పించే విధంగా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని డిమాండ్ చేశారు. 500 రూపాయల బోనస్‌ని ఈ ఖరీఫ్ సీజన్ నుంచే అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నారాయణపేట జిల్లా కార్యదర్శి, సిహెచ్ కొండన్న, సీపీఐ జిల్లా సమితి సభ్యులు శ్రీనివాస్, సంతోష్, వెంకటేష్, నాగరాజు, నర్సింలు, శివ, సి.వెంకటేష్, ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యులు శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

కోల్‌కత్తాలో వైద్య విద్యార్థిపై పైశాచిక దాడి

- మక్తల్ ప్రభుత్వ, ప్రైవేటు డాక్టర్లు నిరసనగ

నవతెలంగాణ - మక్తల్

పశ్చిమ బెంగాల్‌లోని కోల్‌కత్తాలో మహిళా డాక్టర్ అత్యాచార ఘటనకు నిరసనగా ఆల్ ఇండియన్ మెడికల్ అసోసియేషన్(ఐఎంఏ) బంద్‌కు పిలుపుమేరకు శనివారం మక్తల్ ప్రభుత్వ, ప్రైవేటు డాక్టర్ల మెడికల్ అసోసియేషన్, ల్యాబ్ అసోసియేషన్, గ్రామీణ వైద్య ఆధ్వర్యంలో బంద్, నిరసనలు చేశారు. అనంతరం డాక్టర్లు మాట్లాడుతూ మానవత దృక్పథంతో నిత్యం ప్రజల్లో ఉండి ప్రజలకు ఎల్లప్పుడూ సేవ చేస్తున్న ఒక డాక్టర్ల పై ఇలాంటి సంఘటన జరగడం దురదృష్టకరమన్నారు. తమ ఇంట్లో ఎన్ని సమస్య లు ఉన్నా ఆస్పత్రిలో డ్యూటీలు రెండు, మూడు రోజులు చేస్తూ ఇంటికి వెళ్లకుండా వైద్య వృత్తి మా జీవితమని భావిస్తూ నిత్యం ప్రజలు సేవ చేసే వ్యక్తులపై దాడులు చేయడం సరికాదు అని అన్నారు మహాత్మా గాంధీని గుర్తు చేస్తూ గాంధీ ఒకప్పుడన్నారు. అర్ధరాత్రి అమ్మాయి నడిరోడ్డుపై తిరిగినప్పుడే దేశానికి స్వతంత్ర్యం వచ్చిందని కానీ, మన దేశానికి స్వతంత్ర్యం వచ్చే 78 సంవత్సరాలు గడిచిన నేటికి దాడులు మానభంగాలు అవమానాలు నిత్యం జరుగుతూనే ఉన్నాయి. అలాగే భారతదేశమని చెప్పుకునే మనం భరతమాత బిడ్డలమని చెప్పుకునే మనం భరతమాతపై దాడి చేస్తే మరి ఎలాంటి చర్యలు తీసుకోవాలో ప్రభుత్వం ఆలోచించాలి.

కఠినంగా నిర్ణయం తీసుకుని వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం ప్రభుత్వ ఆసత్రి నుండి అంబేద్కర్ చౌరస్తా వర కు ర్యాలీ నిర్వహించి అక్కడ ధర్నా కార్యక్రమం ఉంచుకొని మక్తల్ తహసీల్దార్‌కి వినతిపత్రం అందజేశారు. డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ రాములు, డాక్టర్ రమేష్ కుమార్, డాక్టర్ బాల నరసయ్య, డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ శోభారాణి, డాక్టర్ అశోక్, అలాగే (ఆర్ఎంపీ డాక్టర్స్) మెడికల్ డిపార్ట్‌మెంట్ సిద్ది రమేష్, చక్రధర్, రామకృష్ణ, ఆశప్ప, ఆనందు, శంకర్, లక్ష్మీపతి, తిరుపతి, విజయ్, సుధాకర్, మధు, ల్యాబ్ నవీన్ పాల్గొన్నారు.

